


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 27-04-2019 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 42 సంచిక : 197 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ఓటు మీ హక్కు.. అందరూ దాన్ని
# వినియోగించుకోవాలి

**పోలింగ్ రోజు భారీ ఎత్తున తరలి రావాలి**

**ప్రజల అభిమానం మరో సారి రుజువైంది**

**వారణాశిలో మోదీ నామినేషన్**



వారణాసి: తాను ఇప్పటికే గెలిచినట్లు కొంతమంది ప్రచారం చేస్తున్నారని.. ఆ ప్రచార ఉచ్చులో పడొద్దని ప్రధాని మోదీ ప్రజలను కోరారు. భారీ సంఖ్యలో తరలివెళ్లి ఓటింగ్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. వారణాసిలో శుక్రవారం నామినేషన్ వేసిన ఆయన అనంతరం మీడియాతో మాట్లాడారు. మోదీజీ ఇప్పటికే గెలిచేశారని.. ఇక ఓటు వేయకపోయినా ఫరవాలేదు అని కొంతమంది ప్రచారం చేస్తున్నారు. అలాంటి వారి ఉచ్చులో పడొద్దు. ఓటు మీ హక్కు. ప్రతిఒక్కరూ దాన్ని వినియోగించుకోవాలి. పోలింగ్ రోజు భారీ ఎత్తున తరలి రావాలి అని ప్రజల్ని మోదీ కోరారు. అలాగే గురువారం జరిగిన భారీ రోడ్‌షోలో ప్రజలు చూపిన ఆదరణకు తరువాయి 2లో..

# తీవ్ర వాయుగుండం

**తుపానుగా మారే అవకాశం**

**దక్షిణాంధ్రలో కొన్నిచోట్ల భారీ వర్షాలు**

**ఫణి పేరును ఖరారు చేసే అవకాశం**

విశాఖపట్నం: హిందూ మహా సముద్రం- ఆగ్నేయ బంగాళా ఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం వాయు గుండంగా మారింది. శుక్రవారం ఉదయం వాయుగుండంగా మారిన తీవ్ర అల్పపీడనం.. ట్రింకోమలి (శ్రీలంక)కు తూర్పు ఆగ్నేయదిశగా 1,140 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. చెన్నైకు ఆగ్నేయంగా 1,490 కి.మీ, మచిలీపట్నానికి దక్షిణ ఆగ్నేయదిశగా 1,760 తరువాయి 2లో..





## ఇంటర్ బోర్డు ఎదుట
# సీపీఎం ధర్నా

- ఇందిరాపార్క్ వద్ద ధర్నా
- కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు

హైదరాబాద్: తెలంగాణ ఇంటర్ ఫలితాలపై గందరగోళం నేపథ్యంలో హైదరాబాద్‌లోని ఇంటర్ బోర్డు కార్యాలయం వద్ద ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. కార్యాలయాన్ని ముట్టడించేందుకు సీపీఎం నేతలు ప్రయత్నించారు. ఇంటర్ బోర్డు అవకతవకలను నిరసిస్తూ సీపీఎం కార్యకర్తలు అక్కడ ధర్నా నిర్వహించారు. తరువాయి 2లో..

# సమీక్షలను అడ్డుకోవద్దు..

**ఈసీకి చంద్రబాబు లేఖ**

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాజెక్టులపై సమీక్షలను అడ్డుకోవద్దంటూ కేంద్ర ఎన్నికల సంఘాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. ఏపీ విషయంలో ఈసీ తీసుకున్న పలు నిర్ణయాలు ఏకపక్షమని, ప్రజా ప్రయోజనానికి విఘాతం కలిగించేలా ఉన్నాయని ఆరోపిస్తూ ఈసీఐకి 9 పేజీల లేఖ రాశారు. సీఎం భద్రత చూస్తున్న ఇంటెలిజెన్స్ డీజీ, ఎస్పీ బదిలీలు ఏకపక్షమని ఆరోపించారు. వైకాపా చేసిన ఫిర్యాదులపై విచారణ లేకుండానే బదిలీ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. బదిలీలు, ఏకపక్ష నిర్ణయాలపై స్వయంగా ఈసీఐకి తెలియజేశామని లేఖలో పేర్కొన్నారు. ఏప్రిల్ 11న జరిగిన పోలింగ్ నిర్వహణలో ఈసీ దారుణంగా విఫలమైందని అన్నారు. దీంతో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంలో ఇబ్బందులు పడ్డారని, మధ్యాహ్నం తరువాయి 2లో..



# రాజ్యాంగేతరశక్తిగా సీఎస్

చిలకలూరిపేట: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) ఎల్వీ సుబ్రమణ్యం రాజ్యాంగేతరశక్తిగా వ్యవహరిస్తున్నారని మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. గుంటూరు జిల్లా చిలకలూరిపేటలో మీడియాతో ఆయన మాట్లాడారు. మోదీ, అమిత్‌షా ఆదేశాల మేరకే సీఎస్ నడుచుకుంటున్నారని విమర్శించారు. వారి కుట్రల్లో భాగంగానే సుబ్రమణ్యాన్నిసీఎస్‌గా నియమించారని పుల్లారావు ఆరోపించారు. వైకాపా నేతలు ఫిర్యాదు చేసిన వెంటనే నిజాయతీగా పనిచేస్తున్న అనిల్‌చంద్ర పునేఠా స్థానంలో సుబ్రమణ్యాన్ని నియమించారని మండిపడ్డారు.

**కుట్ర రాజకీయాలు మానుకోవాలి**

సీఎం చంద్రబాబు ఎవరితోనూ చెప్పించుకునే స్థితిలో లేరని పుల్లారావు అన్నారు. కుట్ర రాజకీయాలను సీఎస్ మానుకోవాలని.. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలతో పాటు రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాలను ప్రశ్నించే అధికారం తరువాయి 2లో..

# తాగునీటికి ఇబ్బందిలేకుండా చూడండి

- బోర్లకు మరమ్మతులు చేపట్టండి
- ప్రతీ శుక్రవారం డ్రైడే పాటించండి
- వ్యర్థాలు, నీటి నిల్వలు లేకుండా చూడాలి
- టెలికాన్ఫరెన్స్‌లో అధికార్లకు సూచనలు
- జిల్లా కలెక్టర్ కె. భాస్కర్





విశాఖపట్నంః త్రాగునీటికి సంబందించి అన్ని గ్రామాలలోను ప్రజలు ఇబ్బందులు గురికాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ కె.భాస్కర్ సంబందిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఆర్ డబ్ల్యు ఎస్ ఇంజనీర్లు . ఇ ఓ ఆర్ డి లు , పంచాయితీ నాభి అధికార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బోర్ల మరమ్మతులకు సంబందించి ఇంకా చేపట్టని వాటిని రెండు, మూడు రోజుల్లో మరమ్మతు చేసి సంబందిత నివేదికను పంపాలన్నారు. ఏ డబ్ల్యు డి. సి ఏ డబ్ల్యులు స్కీమ్ లకు సంబంధించి అన్ని గ్రామాలలోన నీరు అందేపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. పూర్తిగా పాడైపోయి పనికిరాని బోర్ల వీవరాస) తెలియజేయాలి ఆర్ ఓట్ల్యు ఎస్ ఎస్ ఇ స్వయంగా ఆ బోర్లను తనిఖీ చేస్తే సర్టిపై చేయాలన్నారు. టోల్ ఫ్రీ నెంబర అందిన ఫిర్యాదును సంబంధిత శాఖల సిబ్బంది స్పందించి '24గంటల లోపల సమస్యను పరిష్కరించాలన్నారు. ప్రతి ఒక్క అధికారి వారానికి 5 రోజులు పుటిలాలలోనే ఉంటూ పసులను వేగవంతం చేయాలన్నారు. తాను కూడా వారానికి రెండు రోజులు మండలాలలో పర్యటిస్తానని ఎక్కడైనా గ్రామస్థుల సుండి ఫిర్యాదులు వస్తే సంబందిత అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

సీజనల్ వ్యాదులలో భాగంగా రానున్న 45 రోజులలో వర్షాకాలం నేపద్యంలో మలేరియా, డెగ్యూ కారు ప్రజలకఖడా గ్రామాల వారిగా సుందస్తు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని తరువాయి 2లో..

## తొందరపాటు నిర్ణయాలొద్దు

**నా మనసు కలిచివేసింది**

**తల్లిదండ్రులను బాధించకండి**

**సీనియర్ నటుడు మోహన్‌బాబు**



హైదరాబాద్: తెలంగాణలో కొందరు విద్యార్థులు ఆత్మహత్యలు తరువాయి 2లో..




## టీఎస్ పాలిసెట్ 2019 ఫలితాలు విడుదల

హైదరాబాద్: తెలంగాణ పాలిసెట్ 2019 ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈ పరీక్షను ప్రతి యేటా నిర్వహిస్తారు. ఈసారి పాలిసెట్ 2019 ప్రవేశ పరీక్షను 1,03,591 మంది విద్యార్థులు రాశారు. ఈ పరీక్షను రాష్ట్ర సాంకేతిక విద్యా, శిక్షణ మండలి నిర్వహించింది. ఏప్రిల్ 16, 2019 న ప్రవేశ పరీక్షను నిర్వహించారు. ఫలితాలను సాంకేతిక విద్యా శాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్ ఐఏఎస్ విడుదల చేశారు. హైదరాబాద్‌లోని బూర్గుల రామకృష్ణారావు భవనంలో ఉన్న ఎస్‌బీటీఈటీ ఆఫీసులో ఫలితాలను విడుదల చేశారు. పరీక్ష రాసిన వారిలో 92.53 శాతం మంది అంటే 95,850 మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారు.

పాలిసెట్ 2019లో సూర్యాపేట, సిద్దిపేట జిల్లాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు 120 మార్కులకు 120 సాధించి మొదటి స్థానం పొందారు. సూర్యాపేట, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాకు చెందిన తొమ్మిది మంది విద్యార్థులు 120 మార్కులకు తరువాయి 2లో..



# అరకులో గెలిచేదెవరో..?





అరకులోయ : దేశంలో పేరు గాంచిన అందాల అరకు లోయ నియోజక వర్గంలో శాసనసభ అభ్యర్థులు నేను గెలుస్తానా? వాడు గెలుస్తాడా?అన్న ధీమాతో అభ్యర్థులు లోలోన దిగులు చెందుతున్నారు. ఈ శాసనసభ అభ్యర్థులు 11 మంది పోటికి దిగడంతో ఎ ఓటరు ఎ అభ్యర్థికి ఓటు వేశారో అర్థం కాని పరిస్తితి, అయితే ఈ 2019 సం.లో అభ్యర్థుల గుర్తులు చిన్నదిగా ఉండడం కొంతమంది తిక మక అయ్యి ఏ గుర్తుకు ఓటు వేసారో అన్నది వంద శాతంలో ముప్పై శాతం మంది ఓటర్లు అంటున్నారు.అయితే ఈ ఐదు సంవత్సరానికి ఎన్నికలు రావడంతో కొంత మంది ఓటర్లు ఈ.వి.ఎం ఎన్నికలు జరగడంతో కొంత మంది తిక మక పడ్డారు.స్థానిక ఎన్నికలలో బ్యాలెట్ వినియోగిస్తున్నారు.దీని వల్ల ఓటర్లు మర్చిపోయి ఎలా ఓటు వేస్తున్నారో వాల్లకి తెలియని పరిస్తితి,గిరిజన ప్రాంతంలో ఎక్కువ మంది చదువులేని నిరక్షరాశ్యులు అవ్వడంతో గత ఎన్నికలు 2014 లో గుర్తులు తెలియక గిరిజనులు నోట గుర్తుకు ఎక్కడ పడితే అక్కడ ఎక్కువ ఓట్లు పడ్డాయని కొంత మంది ఓటర్లు అంటున్నారు. నేరుడు ఎలక్షన్ లో కుడా అవగాహన కల్పించ లేక పోవడం వలన, గిరిజనులు శాశ్వతంగా బ్యాలట్ అయినా పెట్టాలి లేదంటే ఈ.వి.ఎం అయినా పెట్టాలని నియోజక వర్గంలో పలువురు ఓటర్లు అంటున్నారు.ఈ అరకులో శాసనసభ ప్రధాన పార్టీ అభ్యర్థులు కోట్లు ఖర్చు పెట్టినా మండల నాయకులు పంచాయతీ నాయకులు గ్రామాల్లో ప్రధాన కార్య కర్తలు ఎన్నికలలో సరిగ పని చెయ్యక పోవడం పార్టీ అభిమానులకు సరిగా తిండి పెట్టక పోవడం వలన ఆయా మండలాల పంచాయతీ ప్రజలు నేటికి తిట్ల వర్షం కురిపిస్తూనె ఉన్నారు. దీని వల్ల రాబోయే స్థానిక పంచాయతీ ఎన్నికల్లో మా సత్తా ఏంటో చూపిస్తాం పంచాయతీల్లో ఎలా గెలుస్తారో చూస్తాం అంటున్నారు.దీనివల్ల ప్రధాన పార్టీ నాయకులకు గుండెల్లో గుబులుమొదలయ్యి ఎవడు గేలుస్తాడో అని దిగులుతో ఉన్నారు.అయితే పలువుర్ల ఓటర్ల సందేహం మెరకు స్వతంత్ర అభ్యర్థిలలో ఎవడో ఒక్కడు గెలిచే అవాకాశం నూటికి నూరు శాతం కనిపిస్తుందని అంటున్నారు.

## 28న నూకాలమ్మ అమ్మవారి గుడి వద్ద అన్న సమారాధన

భీమునిపట్నం : భీమిలి గ్రామ దేవత శ్రీ శ్రీశ్రీ నూకాలమ్మ ఉత్సవాల్లో బాగంగా ఈ నెల 28 అనగా ఆదివారం మధ్యాహ్నం పన్నెండు న్నర గంటల నుండి బారీ ఎత్తున అన్నసమరాధన నిర్వహించనున్నట్లు ఆలయ వంశపారంపర్య పూజారులు చౌదరి. సత్యరాజు, చౌదరి.నాగ వెంకటేష్‌లు తెలిపారు. ఈ అన్న సమా రాధన భక్తుల సహాయ, సహకారాలతో జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంనకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రసాదం స్వీకరించాలని వారు కోరారు.

## ట్రావెల్ మినీ బస్సు బోల్తా



నర్సీపట్నం : మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణాపురం సెంటర్‌లో పెళ్లి ట్రావెల్ మినీ బస్సు బోల్తా పడింది. పెళ్లి నిమిత్తం విజయ వాడ నుంచి నర్సీపట్నం మండలం బలిఘట్టం వస్తుండగా కృష్ణాపురం వరకు వచ్చేసరికి బస్సు విద్యుత్ స్తంభానికి ఢీకొని పక్కనే ఉన్న పొలాల్లోకి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో పెళ్లి కుమార్తెతో సహా ఎనిమిదికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వీరిని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## ప్రైవేట్ పాఠశాలలు వేసవి సెలవులను అమలు పరిచాల్సిందే



విశాఖపట్నం : రాష్ట్ర విద్యాశాఖ జారీ చేసిన ఉత్తర్వులను రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు తక్షణమే అమలు జరపాలని ఛైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు శీతారాం డిమాండ్ చేశారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు శుక్రవారం అల్లిపురంలోని ప్రియాంక విద్యోదయ పాఠశాలలతో పాటు ఇతర పాఠశాలలను సందర్శించారు. ప్రిన్సిపాల్ భగీరధతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల యాజమాన్యాలు తక్షణమే సెలవులను అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి.శకుంతల, జె.సత్యవతి, కె.ఎల్లయ్య, బి.ఎల్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టం లేని చదువు పై కోపంతో తండ్రిని హత్యచేసిన తనయుడు

విజయనగరం: (లీగల్) ఇష్టం లేని చదువుని చదవమని ఒత్తిడి చేసినందుకు తండ్రిని హత్య చేసిన కొడుకుకి జీవితఖైదీ, 40వేల రూపాయల జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన సెషన్స్ జడ్జి ఎ.గిరిధర్ గురువారం తీర్పు ఇచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం జిల్లాలో మెంటాడ మండలం ఎగువ వీధిలో సిరిశెట్టి కృష్ణజీ బట్టల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కుమారుడు గౌతమ్‌కుమార్ ఉరఫ్ గౌతమ్ సాయి ఇంటర్ చదివాడు. గౌతమ్‌ను తదుపరి చదివితే సిఎ చేస్తానని తండ్రి చెప్పగా తనకు ఇష్టం లేదని వ్యాపారం చేస్తానని తెలిపాడు. తర్వాత వ్యాపారం చేయి. అని 2015లో గుంటూరులో మాష్టర్ మైండ్ కాలేజీలో సిఎ.లో జాయిన్ చేశాడు. చదువుపై శ్రద్ధలేని గౌతమ్ ఫష్ట ఇయర్ ఫైయిల్ అయ్యాడు. దాంతో ఇంటికి వచ్చాడు. ఇంటి వద్ద ఉంటున్నాడు. తండ్రి చదవమని ఒత్తిడి తెస్తున్నాడు. దాంతో 2017 సెప్టెంబర్ 13వ తేదీన తండ్రి బట్టల షాపులో ఉండగా అక్కడికి గౌతమ్ వచ్చాడు. అక్కడ కూడా తండ్రి చదువుపై ఒత్తిడి తెచ్చాడు. ఇరువురు మధ్య వాదోపవాదాలు పెరిగాయి. కోపం పట్టలేని గౌతమ్ ప్రక్కనున్న కత్తెరతో తండ్రి వీపుపై బలంగా పొడిచాడు. దాంతో తండ్రి స్పృహ తప్పాడు.

అక్కడే ఉన్న మరో వ్యక్తి గుల్లిపిల్లి నారాయణరావు రక్షించే ప్రయత్నంలో అతనికి కూడా చిన్నచిన్న గాయాలు అయ్యాయి. స్పృహ కోల్పోయిన కృష్ణాజీనిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకువస్తుండగా దారిలో మృతిచెందాడు. గ్రామ రెవిన్యూ అధికారి దాసరి అప్పలరాజు వాకబు చేసి గుల్లిపిల్లి నారాయణ రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆంధ్ర పోలీసులు కేసు నమోదు చేశారు. సాక్షాధారాలు పరిశీ లించిన మీదట నిందితుడికి పై విధంగా శిక్ష విధించారు.

## వార్డుల వారీగా ఓటరు జాబితాలను త్వరితగతిన పూర్తి చేయాలి



గొలుగొండ : వార్డుల వారీగా ఓటరు జాబితాలను త్వరితగతిన పూర్తి చేయాలని కార్యదర్శులను ఈఒపిఆర్‌డి త్రిమూర్తులు ఆదే శించారు. శుక్రవారం కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 10వ తేదీ నాటికి గ్రామ పంచాయతీలో వార్డుల వారీగా ఓటరు జాబితా లను గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ప్రదర్శించాలన్నారు. అలాగే ఓటరు నమోదు కార్యక్రమం నిరంతరం ప్రక్రియ అన్నారు. ఓటరు జాబితాల్లో నమోదు కావల్సిన వ్యక్తులు మీ సేవాలోనూ, ఆర్డీవో కార్యా లయంలోను ఓటరు నమోదుకు దరఖాస్తులు అందించాలని కోరారు.

వచ్చే నెల 20వ తేదీ నాటికి గ్రామాల్లో ఎల్ఇడి లైట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపిడిఒ రవికుమార్, కార్యదర్శులు పాల్గొన్నారు.

## శ్రీక్షేత్రమ్‌లో విద్యాలక్ష్మికి ప్రత్యేక పూజలు

విజయనగరం: ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో కొలువై యున్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం ఉదయం విద్యాలక్ష్మికి ప్రత్యేక పూజలు గావించారు. దేవాలయం అర్చకులు భద్రం విద్యాసాగర్ ఆచార్యుల ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ విద్యాలక్ష్మికి స్నపనము, పంచామృత అభిషేకాలు, అర్చన గావించారు.

## సీఎస్, మాజీ సీఎస్‌లు వైకాపాకు అనుకూలంగా పనిచేస్తున్నారు



భీమునిపట్నం : ఎన్నికల సంఘం రాష్ఠంలో అప్రకటిత రాష్ట్రపతి పాలనను అమలు చేస్తుందని ఆలాగే బీజేపీ కీలుబొమ్మగా ఎన్నికల సంఘం ఉందని తెలుగుశక్తి అధ్యక్షులు బి.వి.రామ్ అన్నారు. తగరపువలస లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్టపతి పాలన విధించాలని భాజాపా, వైకాపా లు ఎప్పటినుంచో కోరుతున్నాయని, అన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పుడు ఫలితాలు ఏర్పాట్లపై రాష్ట ప్రధాన ఎన్నికల అధికారి బదులుగా సీఎస్ సమీక్షించడమేమిటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం రాష్ట ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి పని చేస్తున్నారన్న భావన కలుగుతుందని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు పై విమర్శలు చేస్తున్న మాజీ సీఎస్ లు వైకాపా కార్యకర్తలుగా పని చేస్తున్నారని విమర్శించారు. తాము అధికారంలో ఉన్నపుడు ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. ఇటువంటి అధికారులు వల్లే రాష్టం పరువు బజారుకు ఈడుస్తున్నారని, చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ లో గెలవడం ఎలాగూ జరుగుతుందని. ఈవీఎంలో జరిగిన లోపాలు మిగతా రాష్టాల్లో జరగకుండా ఉండడానికి చంద్రబాబు ఢిల్లీకి వెళ్లి పోరాటం చేసారే తప్ప ఓడిపోతారని తెలిస్తే జగన్ లా ఇంటిలో కూర్చుంటారు. కానీ ఢిల్లీ వెళ్లి నరేంద్రమోదీని ఎదురిస్తారా అని వైకాపా అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని ప్రశ్నించారు . రాష్ట మంత్రి మండలి తీసుకున్న నిర్ణయాలు ప్రశ్నించే అధికారాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఎవరు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. పోలవరం,అమరావతి నిర్మాణం వేగంగా జరిగేలా ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహిస్తే మాత్రం భూతద్దంలో చూపిస్తున్నారు అని తెలిపారు. ఆంధ్రాలో గొడవ చేసిన విద్యావేత్త,అపరమేధావి, ప్రముఖ నటుడు వైకాపా నాయకుడు మంచు మోహన్ బాబు తెలంగాణ 17 మంది ఇంటర్ విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటే అరవడం లేదు ఎందుకంటే తెలంగాణ ప్రభుత్వం అంటే భయం .వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డికి మానసిక స్థితి సరిగ్గాలేకపోవడం వల్ల దిగజారి మాట్లాడుతున్నారని బీ.వీ.రామ్ ధ్వజమెత్తారు. తెలంగాణ ఇంటర్ బోర్డు అధికారులపై 17 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకొన్న కారణంగా వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ను రామ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుశక్తి నాయకులు బి.కోటేశ్వరరావు, ఎన్.శివాజీ, సన్ మూర్తి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## ఓటు మీ హక్కు.. అందరూ దాన్ని వినియోగించుకోవాలి

ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అంతటి భారీ ర్యాలీ కేవలం వారణాసిలోనే సాధ్యమని అభిప్రాయపడ్డారు. వారి ఆశీర్వాదంతోనే అధికారంలోకి రాగలిగానని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాను కూడా ప్రశంసించారు. మండుటెండలో కష్టపడుతున్న వారందరికీ దేవుడు మంచి ఆరోగ్యం ప్రసాదించాలని కోరుకుంటున్నానన్నారు.

ఉత్తర్రపదేశ్‌లోని వారణాసి నియోజకవర్గం నుంచి రెండోసారి పోటీ చేస్తున్న మోదీ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆ సమయంలో ఆయన వెంట ఎన్డీయేపక్ష నేతలు, భాజపా సీనియర్ నాయకులు ఉన్నారు. ఈసారి ఆయనను ప్రతిపాదించిన వారిలో ఓ భాజపా సీనియర్ నాయకుడితో పాటు ఓ చౌకీదార్, ఓ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, వారణాసి మణికర్ణిక ఘాట్‌లో దహనసంస్కారాలు నిర్వహించే కుటుంబానికి చెందిన ఓ వ్యక్తి ఉండడం గమనార్హం. అంతకు ముందు ఆయన కాలభైరవుడి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందరర్భంగా ఎన్డీయేలో సీనియర్ నాయకుడు ప్రకాశ్‌సింగ్ బాదల్.. మోదీని ప్రశంసల్లో ముంచెత్తారు. తదుపరి ప్రధాని మోదీయే అని.. ఆయనతో ఎవరూ పోటీ పడలేరని అభిప్రాయపడ్డారు.

ప్రజల అభిమానం మరో సారి రుజువైంది

లోక్ సభ ఎన్నికల్లో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు వారణాసిలో నామినేషన్ వేయనున్నారు. ఇందులో భాగంగా ముందుగా ఆయన భాజపా కార్యకర్తలతో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ..

రోడ్‌షోకు ఎంతటి ఆదరణ లభించిందో అందరూ చూశారు. ప్రజల్లో నామీద ఎంతటి అభిమానం ఉందో మరోసారి రుజువైంది. ఎప్పటికయినా ప్రజాస్వామ్యమే గెలుస్తుంది. వారణాసిలో పార్టీ కార్యకర్తలు ఎంతో కష్టపడుతున్నారు. మన కష్టానికి తప్పకుండా ప్రతిఫలం ఉంటుంది. కాశీలోని ప్రతి ఒక్క పౌరుడు నన్ను ఆశీర్వదిస్తారని నమ్ముతున్నాను. ఎందుకంటే కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భాజపా అంటే ఒక నమ్మకం ఏర్పడింది. ఎన్నికల తర్వాత ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ గొప్పలు పోతోంది. కానీ నేను చెబుతున్నా.. ఈ సారి ప్రభుత్వం ఏర్పాటు చేసేది ప్రజలే. మోదీ గెలిచినా గెలవకపోయినా ప్రజాస్వామ్యం తప్పక గెలుస్తుంది. ఈ సారి ఓటింగ్‌తో రికార్డు సృష్టించాలి. మహిళా ఓటింగ్ శాతం కూడా ఈ ఎన్నికల్లో ఎక్కువగా ఉండాలి. ఆ విధంగా మీరంతా(కార్యకర్తలు) వారికి అవగాహన కల్పించాలి. కేరళ, పశ్చిమ బెంగాల్‌లో మన కార్యకర్తలు భయభ్రాంతులకు గురవుతున్నారు. వారిని అక్కడి ప్రభుత్వాలు సురక్షితంగా ఉండనివ్వడం లేదు. భాజపా కార్యకర్తలు ఎవరయినా బయటకు వెళ్తుంటే ఇంట్లో అన్ని జాగ్రత్తలు చెప్పి వెళ్లాల్సి వస్తోంది. వారు మళ్లీ ఇంటికి చేరుకునే వరకు ఎంతో ఆందోళనకు గురవుతున్నారు అని ఆరోపించారు.

ప్రధాని మోదీ 2014లోనూ వారణాసి నుంచి పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుపొందారు. ఈ సారి ఎన్నికల్లో వారణాసి నుంచి కాంగ్రెస్ తరపున అజయ్‌రాయ్ బరిలోకి దిగుతున్నారు.

## తాగునీటికి ఇబ్బందిలేకుండా చూడండి

అన్నారు. లోతట్టు నివాస ప్రాంతాలలో పర్యటించి ఆయా ప్రాంతాలలో నీరు నిలబడకుండా ఎత్తు చేపట్టే విదంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. కచ్చాడైన్లు, పక్కా డౌన్ లను పూడిక తీసి ఆచెత్తను ఊరి బయట వేసే విధంగా చూడాలన్నారు. చెరువులు, నీటి గుంటలలో మేషిన్ ఆయిల్ ను సేయింగ్ చేయడం ద్వారా దోమల లార్వాలు పెరగకుండా నశిస్తాయన్నారు. అంగన్ వాడీ, ఆశా వర్కర్లు, పంచాయితీరాజ్ సిబ్బంది బృందంగా ఏర్పడి ప్రతి ఇంటికి వెళ్లి నీటి నిల్వలులేకుండా తీసుకోవల్సిన చర్యలు చుట్టుప్రక్కల ఇళి డబ్బలు, టైర్లు, కొబ్బరి బొండాలు తదితర ఆనవసర సాప్ లేకఇడా చేసే విధంగా వారికి అవగాహన కలిగించాలన్నారు. సంబందిత ఇంటిని పరిశీలించినట్లు ఎర్రటి మార్కర్ పెన్ తో డి ఎ పి (డ్యూటీ యాక్షన్ పాన్) ఆ ఇంటి గోడమీద వ్రాయాలన్నారు. వీటన్నింటికి సంబందించి నేటి నుండే మలేరియా, డెంగ్యూ యాక్షన్ ప్లాన్ ను సిద్ధం చేసి మొదలు పెట్టాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు . అన్ని గ్రామాలలోను ఫాగింగ్ మీషన్ల ను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ సంవత్సరం ఎక్కడా కూడా మలేరియా గాని డెంగ్యూ కేసులు నమోదు అయినట్లు తన దృష్టికి వస్తే సంబంధిత అధికార్ల పై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో డి పే ఓ కృష్ణకుమారి. ఎస్ ఇ ఆర్ డబ్ల్యు ఎస్ రవికుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తొందరపాటు నిర్ణయాలొద్దు

చేసుకోవడం తన మనసును కలచివేసిందని సీనియన్ నటుడు మోహన్‌బాబు అన్నారు. ఆవేశంలో నిర్ణయాలు తీసుకుని తల్లిదండ్రుల్ని శిక్షించొద్దని కోరారు. ఈ మేరకు ఆయన ఓ ప్రటకన విడుదల చేశారు. ఇంటర్ ఫెయిల్ అయ్యామన్న మనస్తాపంతో కొందరు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. దీన్ని ఉద్దేశిస్తూ మోహన్‌బాబు మాట్లాడుతూ.. భగవంతుడు జన్మనిచ్చింది ఆఖరి శ్వాస వరకూ జీవించడానికి.. ఆ జీవితాన్ని మార్కులు రాలేదనో, పరీక్షలో తప్పామనో ముగించుకుంటే తల్లిదండ్రులు, స్నేహితులు, సన్నిహితులు, బంధువులు తల్లడిల్లిపోతారు. ఇది పిల్లలు అర్థం చేసుకోవాలి. ఒక విద్యాసంస్థ అధినేతగా వేల మంది విద్యార్థుల్ని అనుక్షణం నీడలా అనుసరిస్తూ, వాళ్లకు మనోనిబ్బరాన్ని కలిగిస్తున్న నాకు.. తెలంగాణ రాష్ట్రంలో కొందరు విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడం మనసును కలచివేసింది. ప్రభుత్వం స్పందించింది.. తప్పు చేసిన వారిని శిక్షిస్తుంది. ఈలోగా దయచేసి తొందరపాటు నిర్ణయాలు తీసుకుని, మీరే సర్వస్వంగా జీవిస్తున్న తల్లిదండ్రుల హృదయాలను శిక్షించకండి. వారు ఎప్పుడూ మీ ఉన్నతినే కోరుకుంటారు. వారి కోసం, వారి సంతోషం కోసం కళకళలాడుతూ వారి కళ్లముందు ఎదిగి చూపిస్తామని నిర్ణయం తీసుకోండి అని పేర్కొన్నారు.

## తీవ్ర వాయుగుండం

కి.మీ దూరంలో ఈ వాయుగుండం కదులుతోంది. మరో 24 గంటల్లో ఇది తీవ్ర వాయుగుండంగా.. ఆ తర్వాత 12 గంటల్లో తుపానుగా మారే అవకాశముంది. తుపాను ఈనెల 30న శ్రీలంక తీరాన్ని తాకి ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తాంధ్ర వైపుగా కదిలే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. దీని ప్రభావంతో 29న తమిళనాడు తీరం, పుదుచ్చేరి వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. ఈనెల 29, 30 తేదీల్లో కేరళ, దక్షిణాంధ్రలో కొన్నిచోట్ల భారీ వర్షాలు కురిసేందుకు అవకాశాలున్నాయి. ఈ తుపానుకు బంగ్లాదేశ్ నామకరణం చేసిన ఫణి పేరును ఖరారు చేసే అవకాశం ఉంది.

## ఇంటర్ బోర్డు ఎదుట సీపీఎం ధర్నా

నిరసనకు దిగిన వామపక్ష కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌కు వారిని తరలించారు. ఇంటర్ ఫలితాల గందరగోళంపై సీఎం కేసీఆర్ చేపట్టిన చర్యలు కంటి తుడుపుగా ఉన్నాయని సీపీఎం నేతలు ఆరోపించారు.

ఇందిరాపార్క్ వద్ద ధర్నా..

ఇంటర్ ఫలితాలపై ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్, ధర్నాచౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. భారీ సంఖ్యలో ఎన్‌ఎస్‌యూఐ శ్రేణులు అక్కడికి చేరుకొని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకొని గోషామహల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మరోవైపు గన్‌పార్క్ వద్ద బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు నిరసన తెలిపారు. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు.

## సమీక్షలను అడ్డుకోవద్దు..

ఒంటిగంట వరకు తమ ఓటు హక్కు వినియోగించుకోలేకపోయారని లేఖలో పేర్కొన్నారు. నా 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నికలప్పుడు ఇలాంటి ఘటనలు చూడలేదు. తెదేపా చేసిన ఏ ఫిర్యాదుపైనా ఎన్నికల సంఘం చర్యలు తీసుకోలేదు. కానీ, వైకాపా చేసిన ఫిర్యాదులపై వెంటవెంటనే నిర్ణయాలు అమలయ్యాయి. ఫిర్యాదులు చేసిన తెదేపా నేతలను ఐటీ దాడులతో భయపెట్టారు. ఆధారాలు లేని కేసులతో వారిని ఇబ్బందులు పెట్టారు అని చంద్రబాబు ఆరోపించారు. సాధారణ పరిపాలనలో జోక్యం చేసుకోవడం, ప్రజలకు సంబంధించిన కీలక అంశాల్లో వ్యాఖ్యలు చేయడం సీఈవోకు తగదని అన్నారు. ముఖ్యమంత్రి హోదాలో తాగునీరు, పోలవరం ప్రాజెక్టు, రాజధాని నిర్మాణం, విపత్తు నిర్వహణ తదితర అంశాలపై సమీక్షలు చేయాలని నిర్ణయించుకున్నానని, సమీక్షలు నిర్వహించకపోవడం వల్ల రాష్ట్రంలో పాలన కుంటుపడుతోందని తెలిపారు. సీఎంకు అధికార పరిధిలేదంటూ సీఈవో మీడియాలో చేసిన కొన్ని వ్యాఖ్యలు సరికాదని అభిప్రాయపడ్డారు. నివేదికలను అదనపు డీజీ నేరుగా సీఎంకు నివేదించవద్దంటూ ఆదేశించడం తగదని చంద్రబాబు అన్నారు.

## టీఎస్ పాలిసెట్ 2019 ఫలితాలు విడుదల

119 మార్కులు సాధించి ఏడో, పదో స్థానం పొందారు. అభ్యర్థులు ఫలితాలను www.ntnews.com వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చు.

## రాజ్యాంగేతరశక్తిగా సీఎస్

సీఎస్‌కు లేదని విమర్శించారు. ఎల్వీ సుబ్రమణ్యం పరిధి దాటి నడుచుకుంటున్నారని.. అది ఏమాత్రం తగదన్నారు. కేబినెట్ ఆమోదించిన పథకాలను అమలు చేయాల్సిన బాధ్యత సీఎస్‌పై ఉందన్నారు.

# వేసవి సెలవుల్లో ఊర్లకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలి

## కొత్తకోట సిఐ లక్ష్మణమూర్తి

రావికమతం: వేసవి సెలవుల నిమిత్తం ఊర్లకు వెళ్తున్న వారు అప్రమత్తంగా ఉండాలని కొత్తకోట సిఐ లక్ష్మణమూర్తి సూచించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అలాగే మేడలపై నిద్రిస్తున్న సమయంలో ఇంట్లోకి చొరబడి దొంగతనాలు చేసి ముఠా సంచరిస్తోందన్నారు.

మేడపైన ఉన్నప్పుడు బంగారు ఆభరణాలు ధరించవద్దన్నారు. అనుమానితులు ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. రాత్రి వేళల్లో ఇంటి ముందు లైట్ వేసి ఉంచాలని, టూర్లకు వెళ్తున్నప్పుడు అవసరమైతే పోలీసులకు సమాచారం అందిస్తే తగు జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు. దేవస్థానాల్లో వాచ్‌మన్‌ను నియమించాలని, దుకాణాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# జీవిఎంసి జోన్-4 కార్యాలయంలో మజ్జిగ పంపిణీ



కంచరపాలెం: జీవీఎంసీ జోన్-4 కార్యాలయంలో రెవెన్యూ విభాగానికి ఇంటిపన్ను, మంచినీటి పన్ను తదితర పన్నుల చెల్లింపునకు వచ్చిన వారితో పాటు ఇతర అవసరాల నిమిత్తం కార్యాలయానికి వచ్చిన ప్రజలకు గురువారం జోనల్ కమీషనర్ ఎస్ రమణమూర్తి మజ్జిగ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వేసవి తాపానికి ప్రజలు విలవిలలాడుతున్నారని, వేసవి బారిన పడకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవసరం ఉంటేనే తప్పా బయటకు రావద్దని చిన్న పిల్లలు, వ ృద్దుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. జీవీఎంసీ అధ్వర్యంలో ప్రధాన కూడళ్ళ వద్ద పాదచారులకు, వాహనదారులకు దప్పికను తీర్చేందుకు ప్రత్యేకంగా చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలంతా వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారి రమన్నారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

# అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నాతవరం: బంగారు వస్తువులకు మెరుగు పెడతామంటూ మోసాలకు పాల్పడుతున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సత్య నారాయణ సూచించారు. గ్రామాల్లో కొందరు అపరిచిత వ్యక్తులు సంచరిస్తూ పాత బంగారు వస్తువులకు మెరుగుపెడతామంటూ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ఇటువంటి ముఠా ఈ ప్రాంతంలో సంచరిస్తూ పాత బంగారు వస్తువులకు మెరుగుపెడతామంటూ పాల్పడుతున్నారన్నారు. ఇటువంటి ముఠా ఈ ప్రాంతంలో సంచరిస్తున్నట్లు సమాచారం ఉందన్నారు. దీనిపై వీఆర్వోలు గ్రామాల్లో దండోరా వేయించి ప్రజలను అప్రమత్తం చేయాలని కోరామన్నారు. వేసవి సెలవులకు దూర ప్రాంతాలకు వెళ్లే ఉద్యోగులు, వ్యాపారులు ముందుగా పోలీసులకు సమాచారం అందించేలా కృషి చేయాలన్నారు. బ్యాంకులు, వ్యాపార సముదాయాలు, బంగారు దుకాణాలు వద్ద ఖచ్చితంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసేలా కృషి చేయాలన్నారు. అపరిచిత వ్యక్తుల సమాచారం తమకు తెలియజేయాలని సూచించారు.

# సెలవుల్లోనూ మధ్యాహ్న భోజనం అమలు

రోలుగుంట: వేసవి సెలవుల్లోనూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నామని ఎంఇఒ కిరణ్మయి తెలిపారు.

మండలంలోని అన్ని పాఠశాలల హెచ్ఎంలకు ఆదేశాలు జారీ చేశామన్నారు. మండలంలో 14 సంవత్సరాల లోపు 69 మంది పాఠశాలకు దూరంగా ఉన్నారన్నారు. ప్రభుత్వ ఆదేశాలసారం మన ఊరు మన బడి కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. దీని ద్వారా బుధ, గురువారాల్లో 18 మంది బడిబయట పిల్లలను పాఠశాలల్లో చేర్చామన్నారు. జిల్లాలో ప్రకటించిన కరువు మండలాల జాబితాలో రోలుగుంట మండలం కూడా ఉందని, అందుకే ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తోందన్నారు. మండలంలోని 3583 మంది విద్యార్థులు ఈ అవకాశం వినియోగించుకోవాల్సి ఉండగా బుధశారం 1,283 మంది, గురువారం 1035 మంది విద్యార్థులు భోజన పథకానికి హాజరయ్యారన్నారు.

# ఆర్థిక స్వావలంబన దిశగా ఎదగాలి



డాబాగార్డెన్స్: సమాజంలో ప్రతి ఒక్కరూ ఆర్థిక స్వావలంబన దిశగా ఎదగాలని, ముఖ్యంగా మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని రాఘవి బ్యూటీ పార్లర్ ప్రతినిధి రూప రాజు చింతలపాటి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలో ఓ హోటల్లో నిర్వహించిన ఉత్తీర్ణత ధ్రువ పత్రాలు అందజేత కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ బ్యూటీ పార్లర్ అనే అంశంలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహాయ సహకారాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కోర్సుని నేర్చుకున్న వారు స్వతహాగా ఆర్థికంగా నిలదొక్కుకోవటం జరుగుతోందన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్ ఎస్ డి సి, యం డి, సీఈఓ డాక్టర్. శ్రీకాంత్, ఆచార్య విజయగోపాల్ సింగ్ సంస్థ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తీరిన వాహన చోదకుల కష్టాలు

యలమంచిలి రూరల్: యలమంచిలి పట్టణంలోని పాత వీధిలో రోడ్డు పక్కన ఉన్న ప్రమాదకర గొయ్యి సమస్యను మున్సిపల్ అధికారులు ఎట్టకేలకు పరిష్కరించారు. దీనిపై కప్పు వేయించి అందులో పడకుండా ఏర్పాట్లు చేశారు. దీంతో ఇక్కడ వాహన చోదకులు కష్టాలు తీరాయి. పొంచి ఉన్న ప్రమాదం నుంచి మోక్షం లభించింది.

## డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలి

నర్సీపట్నం: డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నామని నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వెంకటరావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కళాశాలలో ఒక ఉత్తమ ఎంపికగా నిలుస్తుందన్నారు. 2019-2020 సంవత్సరానికి బిఎ, బికం, బిఎస్సీ, సిబిజెడ్, కంప్యూటర్ సైన్స్, బయోటెక్నాలజీ వంటి కోర్సుల్లో ప్రవేశాలు ప్రారంభమయ్యాయన్నారు. అన్ని సదుపాయాలతో ఉన్నత విద్యను అందిస్తున్నామన్నారు.

***మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం***

కొయ్యూరులో.. మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో పలు కోర్సులు ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ షేక్ హరూన్ తెలిపారు. బిఎస్సీలో ఎంపిసి, ఎబిజెడ్, బికాంలో జనరల్, బిఎలో హెచ్ఈసి గ్రూపుల్లో ఈ విద్యాసంవత్సరంలో ప్రవేశం పొందగోరువారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కళాశాల క్యాంపస్‌లో హాస్టల్ సౌకర్యం కూడా ఉందన్నారు.

# ఓమ్ని ఆర్కే హాస్పిటల్లో "ఆర్థో మ్యాప్ ఎక్స్ ప్రెస్ నావిగేషన్ సిస్టమ్" ప్రారంభం



డాబాగార్డెన్స్: ఉత్తరాంధ్ర, ఒరిస్సా, చతీష్ ఘడు ప్రజల కీళ్లమార్పిడి శస్త్రచికిత్స కోసం విశాఖ రాంనగర్ ఓమ్ని ఆర్కే హాస్పిటల్లో అత్యంత ఆధునికమైన ఆర్థో మ్యాప్ ఎక్స్ ప్రెస్ నావిగేషన్ సిస్టమ్ వైద్య పరికరాన్ని శుక్రవారం ఉదయం ఆస్పత్రి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సూర్య పులగం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ విశాఖలో సంపూర్ణమైన కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సలు కొరకు ఆర్తో మ్యాప్ ఎక్స్ ప్రెస్ నావిగేషన్ సిస్టం తీసుకు రావడం వల్ల కీళ్ల ఆపరేషన్లో అవాంతరాలు తొలగి వైద్యులు సులభ స్థాయిలో ఎటువంటి ఆటంకాలు లేకుండా రోగులకు తక్కువ కాలంలోనే చికిత్సలు అందించడానికి ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ఆస్పత్రి ఆర్థోపెడిక్ నిపుణులు డాక్టర్ బి.వి ఆర్.ఎన్. వర్మ మాట్లాడుతూ ఇతర నావిగేషన్ టెక్నాలజీలు కన్నా ఆర్తో మ్యాప్ ఎక్స్ ప్రెస్ పరికరం బహుళ ప్రయోజనాలు కలిగి ఉందని తెలిపారు. కీళ్లరోగులకు కచ్చితమైన ఇంప్లాంట్లను తక్కువ సమయం లో అమర్చవచ్చునని తెలియజేశారు. దీని మూలంగా రోగులకు 30 సంవత్సరాల జీవన ప్రమాణం సాధ్యమవుతుందని చెప్పారు. కొత్త సస్త్ర చికిత్స మూలంగా 4 గంటల లోనే రోగులు ఆరోగ్యంగా పాల్గొంటారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాధాక ృష్ణ, వైద్య విభాగాల అధిపతులు డాక్టర్ ఎల్ .వెంకటేష్, డాక్టర్ నగేష్ , డాక్టర్ శ్రీ లక్ష్మి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్. శేషగిరి తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# 27 న నేత్ర విద్యాలయ వారిజ విజేతల అభినందన సభ

- అంతర్జాతీయ అథ్లెటిక్స్‌లో 14 పతకాలు
- శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి రాక
- చిల్రన్ ఎరీనాలో నేత్ర విజయోత్సవం




విశాఖపట్నం : ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, ఉభయ వేదాంత ఆచార్య పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి సమక్షంలో వారిజ నేత్ర విద్యాలయం విద్యార్థుల నేత్ర విజయోత్సవ వేడుకలు జరగనున్నట్టు నేత్ర విద్యాలయ -వారిజ నిర్వాహక కమిటీ ప్రతినిధులు తెలియచేసారు. శుక్రవారం నగరం లోని ద్వారకానగర్ లో గల పౌర గ్రంథాలయం లో నిర్వహించిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ విశాఖ సాగర తీరం లో గల వారిజ (మంగమారిపేట) జీయర్ స్వామి ఆశ్రమం లోని తమ నేత్ర విద్యాలయం విద్యార్థిని విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా ఈ నెల 27 న నేత్ర విజయం వేడుకలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

శ్రీలంక కొలంబో లో ఈ నెల 16 ,17 తేదీల్లో జరిగిన అంతర్జాతీయ పారా గేమ్స్ 2019 లో మొత్తం 14 పతకాలు పొందగా, వాటిల్లో 9 బంగారు పతకాలు, 4 రజత పతకాలు, 1 కాంస్య పతకం సాధించారని వివరించారు. ఈ పోటీలు ఆసియన్ ట్రాక్ అండ్ టర్ఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యవంలో జరిగాయన్నారు.

గత 2018 డిసెంబర్ 10 నుంచి 13 తేదీల్లో న్యూఢిల్లీ లో జరిగిన 21 వ జాతీయ అథ్లెటిక్స్ ( బ్లైండ్ ) క్రీడల్లో వారిజ విద్యార్థులు బి 3 బాలికల విభాగం లో టీమ్ ఛాంపియన్ షిప్ గెలవగా, మొత్తం 6 పసిడి పతకాలు, 6 రజత పతకాలు , 6 కాంస్య పతకాలు సాధించినట్టు తెలిపారు. ఈ పోటీలు ఇండియన్ బ్లైండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ , బ్లైండ్ రిలీఫ్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించినట్టు వివరించారు.

వీరి ప్రతిభకు తగిన ప్రోత్సాహాన్ని ఇచ్చే విధంగా నేత్ర విజయం పేరిట ఈనెల 27 న అభినందన సభ నిర్వహించనున్నామని తెలిపారు. ఈ సభ శనివారం ( ఏప్రిల్ 27 ) సాయంత్రం 6 :30 గంటలకు విశాఖనగరం లోని సిరిపురం లోగల ఉడా చిల్డ్రన్ ఎరీనా ( పాత చిల్డ్రన్ థియేటర్) లో జరుగుతుందన్నారు. ఘన విజయం సాధించిన చిన్నారులకు ప్రత్యక్షంగా మంగళశాసనములు అందించేందుకు నేత్ర పాఠశాల వ్యవస్థాపకులు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయరు స్వామిజి నగరానికి హాజరుకానున్నారన్నారు.

ఈ జ్ఞాన నేత్ర స్వరూపులను ఆశీర్వదించేందుకు ముఖ్య అతిథులుగా విశాఖ జిల్లా కలెక్టర్ కె. భాస్కర్, మై హోమ్ సంస్థ చైర్మన్ డాక్టర్ జూపల్లి రామేశ్వర రావు, విశిష్ట అతిథులుగా నగర పోలీస్ కమిషనర్ మహేష్ చంద్ర లడ్డా, విశాఖ మెట్రో రీజియన్ అథారిటీ కమిషనర్ (విఎంఆర్డీఏ) పి బసంత్ కుమార్, జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ జి. స ృజన, జిల్లా విద్యాశాఖాధికారి బి. లింగేశ్వర రెడ్డి, దివ్యంగుల శాఖా అదనపు సంచాలకులు పి. వెంకటేశ్వర రావు తదితరులు హాజరుకానున్నట్టు తెలిపారు.

ఆసియన్ ట్రాక్ అండ్ టర్ఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ పారా గేమ్స్ 2019లో

వారిజ బాల బాలికలు సాధించిన పతకాల వివరాలు :

ఈ పోటీల్లో నేత్ర ద ృష్టి విభాగం లో మూడు విభాగాలు ఉంటాయని, వాటిల్లో మొదటి విభాగం బి 1 : పూర్తి అంధత్వం, రెండవ విభాగం బి 2 : పాక్షిక అంధత్వం, మూడవ విభాగం లో బి 3 : మరింత మెరుగు ద ృష్టి ఉన్న వారిని విభజించి పోటీలు నిర్వహించారు.

అంతర్జాతీయ పారా గేమ్స్ 2019 విజేతలు వీరే :

బి 1 విభాగం లో : 1 ) ఓ . జగన్ - 2 బంగారు పతకాలు ( 200 మీటర్ల పరుగు, షాట్ ఫుట్ ) సాధించగా,

2 ) జి. నాగరాజు - 1 బంగారు పతాకం ( డిస్క్ త్రో ), 1 రజత పతాకం ( 100 మీటర్ల పరుగు),

3 ) టి. క ృష్ణవేణి - 1 బంగారు పతాకం ( 100 మీటర్ల పరుగు ), 1 రజత పతాకం ( 200 మీటర్ల పరుగు ) లు గెలుపు సాధించగా,

బి 2 విభాగం లో : కె. లలిత 1 బంగారు పతాకం ( 100 మీటర్ల పరుగు ), 1 రజత పతాకం ( 200 మీటర్ల పరుగు) క్రీడా పటిమ చూపింది.

బి 3 విభాగం లో : 1 ) ఏ. వంశీ - 1 బంగారు పతాకం ( 100 మీటర్ల పరుగు ), 1 రజత పతాకం ( లాంగ్ జంప్ ) ,

2 ) ఎం. సత్యవతి - 2 బంగారు పతకాలు ( షాట్ ఫుట్ , డిస్క్ త్రో ) ,

3 ) బి. సీతాలక్ష్మి - 1 బంగారు పతకం ( 100 మీటర్ల పరుగు ), 1 కాంస్యం పతకం ( 200 మీటర్ల పరుగు ) లు విజేతలుగా నిలిచారు. కోచ్ సోమేశ్,

21 వ జాతీయ అథ్లెటిక్స్ ( బ్లైండ్ ) క్రీడలు, న్యూఢిల్లీ, 2018 డిసెంబర్ 10 వివరాలు :

బి 3 బాలికల విభాగం లో టీమ్ ఛాంపియన్ షిప్ గెలవగా, మొత్తం 6 పసిడి పతకాలు, 6 రజత పతకాలు , 6 కాంస్య పతకాలు సాధించినట్టు తెలిపారు. 12 విభాగాల్లో 24 పాయింట్లతో మొదటి స్థానం సాధించారు.

నేత్ర విద్యాలయ -వారిజ విద్యార్థులకు మేనేజర్లు పి.లక్ష్మి, మాధురి, శిరీష లత, శిక్షకులు సోమేశ్వర రావు, తదితరులు ప్రధాన భూమిక వహిస్తున్నట్టు తెలిపారు.

వారిజ నేత్ర విద్యాలయం :

Veda Adhyayana Research Institute of Jeeyar Academy (వారిజ) పేరిట 2003 లో చిన్న జీయర్ స్వామి విశాఖ సాగర తీరంలోని మంగమారిపేట వద్ద స్థాపించడం జరిగింది. పూర్తిగా సోలార్ సాంకేతిక విధానం ద్వారా విధ్యుత్ సరఫరా లభించే ఏర్పాటు చేయడం జరిగింది. వేద పరిశోధన, అధ్యయనం చేసే విద్యార్థులతో ప్రారంభమైన ఈ సంస్థ. 2001 లో ద ృష్టి లోపం ఉన్న వారికి అద్భుతమైన విజ్ఞానం అందించేందుకు శ్రీ శ్రీ శ్రీ జీయర్ స్వామి వారి సంకల్పంతో నేత్ర విద్యాలయం ప్రారంభించడం జరిగింది. నాటి నుంచి ఇంతింతై వటుడింతై అనే రీతిలో ఈ సంస్థలు విశ్వ వ్యాప్తంగా కీర్తి ప్రతిష్టలను ప్రసరిస్తున్నాయి.

నేత్ర ద ృష్టి లోపం ఉన్న వారు జ్ఞాన నేత్రాలతో ప్రపంచాన్ని శాసించగలరు అనే సంకల్పంతో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, ఉభయ వేదాంత ఆచార్య పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయరు స్వామి వారి చే ఒక దశాబ్దం క్రితం నాటిన విత్తనం నేడు ఇంతింతై వటుడింతై అన్న రీతిలో తమ ఖ్యాతి ని ప్రపంచదేశాలకు చాటుతున్నారు. ప్రశాంత విశాఖ సాగర తీరంలో ఉన్న ఈ నేత్ర విద్యాలయ -వారిజ విద్యార్థులు సామాన్య విద్యను అత్యాధునిక సాంకేతిక విజ్ఞాన సహకారంతో సునాయాసంగా నేర్చుకుంటూ అసామాన్య రీతిలో తమ విజ్ఞానాన్ని ప్రపంచం ముందు ప్రదర్శిస్తూ స్వామిజి మంగళశాసనములు సంపూర్ణంగా అందుకుంటున్నారు. ఒక ప్రక్క విద్య తో పాటు, ఆటలు, పాటల్లోనూ తమ ప్రజ్ఞా పాటవాలను చాటుతున్నారు. గతంలో పరమేష్ తన సుస్వర గానం ప్రముఖ టెలివిజన్ ఛానెల్ నిర్వహించిన పాటల పోటీలో ప్రథమ స్థానం లో నిలిచి మూడు లక్షల నగదు పురస్కారాన్ని గెలుచుకోవడంతో ఈ పాఠశాల తన విజయ ప్రస్థానాన్ని ఆరంభించింది. గతంలో ఈ పాఠశాల విజయనగరం లో ఉండేది, ప్రత్యేక నిర్వహణకై ఈ విద్యాలయాన్ని విశాఖలోని వారిజ కు తరలించడం జరిగింది. నాలుగేళ్ళ క్రితం సంభవించిన హుధుద్ తుఫాన్ బీభత్సం లో సైతం వీరు మొక్కవోని ధైర్యాన్ని చాటారు.

ఈ విలేకరుల సమావేశంలో వారిజ నిర్వాహక కమిటీ అధ్యక్షులు శ్రీమాన్ ఎంఎస్ రాజు, కార్యదర్శి శ్రీమాన్ టి. నారాయణ రెడ్డి, నేత్ర విద్యాలయ అధ్యక్షులు శ్రీమాన్ పీఎస్ఎన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో డాక్టర్. మహేష్ దువ్వాడ



డాబాగార్డెన్స్: ప్రతి ఒక్కరూ తమ తమ రంగాల్లో పురోగాభివ ృద్ధిని సాధించాలని, అభివ ృద్ధి చెందిన తరువాత సమాజానికి ఎంతో కొంత సహాయపడాలనే సిద్ధాంతంతో తాను స్వతహాగా వైద్యుడిని కావటం చేత సమాజంలోని అన్ని వర్గాల పేదలకు ముఖ్యంగా జర్నలిస్టులకు ఉచిత వైద్య సేవలు అందించనున్నట్లు రమ్య హాస్పిటల్ ప్రముఖ వైద్యుడు డాక్టర్. మహేష్ దువ్వాడ పేర్కొన్నారు. శుక్రవారం ఆసుపత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి చక్కటి ఆరోగ్యం ఎంతో ముఖ్యమైనది అన్నారు. ముఖ్యంగా సమాజంలో ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దేందుకు ఎంతో క ృషి చేస్తున్న జర్నలిస్టులకు ప్రతి శనివారం జగదాంబ వద్దగల రమ్య హాస్పటల్లో ఉచిత వైద్య సదుపాయాన్ని కల్పిస్తామన్నారు. అయిత్తే అవసరమైన టాబ్లెట్లను కూడా డిస్కౌంట్ ధరలకే అందించ్చే సదుపాయాన్ని కూడా కల్పిస్తామన్నారు. తన సతీమణి డాక్టర్. దువ్వాడ దివ్యభారతి కూడా ఈ సత్కార్యం లో ప్రధాన భూమిక పోషించనున్నారని పేర్కొన్నారు. తన తండ్రి దువ్వాడ సోమేశ్వరరావు కూడా వైద్య వ ృత్తిలో కొనసాగుతూ ఉన్నట్లు పేర్కొన్నారు.

పేదలకు తన జన్మదినం పురస్కరించుకొని ప్రతి ఏటా స్కూల్ ఫీజులు, వ ృద్ధులక్ను వస్త్రాలు తదితర సేవా కార్యక్రమాలన్ను నిర్వహిస్తున్నామని తెలిపారు.

ప్రజలకు సేవ చేయడంలోనే అసలైన ఆనందం ఉందని ఆయన తెలిపారు. తనక్ను చిన్ననాటి నుంచే సేవా మార్గాన్ని తన కుటుంబ సభ్యులు అలవర్చారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# 28న బాలల కోసం 'బచ్చే కచ్చే సచ్చే' హిందీ చలనచిత్ర ప్రదర్శన



విశాఖపట్నం: వైజాగ్ ఫిల్మ్ సొసైటి, భారత్ వికాస్ పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీ ఆదివారం ఉదయం 9.30ని॥లకు ద్వారకానగర్ పబ్లిక్ లైబ్రరిలో బాలల కోసం ప్రత్యేకంగా నిర్మించిన 'బచ్చే కచ్చే సచ్చే' హింది చలనచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. విశాఖ నగరానికి చెందిన యువ దర్శకుడు రవి సదాశివుని దర్శకత్వంలో ఉద్ధండం మీనా నిర్మాతగా వ్యవహరించిన రచయిత్రి అస్మిత సదాశివుని రచనలో ఈ చిత్రం రూపొందించడం జరిగింది.

పిల్లలు, తల్లిదండ్రులు, పెద్దల మధ్య ఎటువంటి సత్సంబంధాలు నడవాలి, పిల్లల ఎదుట పెద్దల ఎలా ఉండాలి, పెద్దలతో పిల్లలు ఏవిధంగా మెలగాలి అనే అంశంతో ఈ చిత్రాన్ని నిర్మించారు. అన్నా హజారే సందేశం కూడా ఈ చిత్రంలో పొందుపరచడం జరిగింది. బాలల కోసం చక్కని చిత్రం నిర్మించిన యువ దర్శకుడు రవి సదాశివుని చిత్రప్రదర్శన రోజు ఘనంగా సత్కరించనున్నాము. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆంధ్ర విశ్వకళా పరిషత్ ఉపకులపతి ఆచార్య జి.నాగేశ్వరరావు గౌరవ అతిధులుగా విశ్వనాథం, వంకాయల సన్యాసిరాజు తదితరులు పాల్గొంటున్నారు. కావున విశాఖ వాసులు పై కార్యక్రమానికి విచ్చేసి, చిత్ర ప్రదర్శనలు వీక్షించి జయప్రదం చేయమని కోరుచున్నాము. డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వైజాగ్ ఫిల్మ్ సొసైటి నరవ ప్రకాశరావు, భారత్ వికాస్ పరిషత్ విశాఖ నగర శాఖా అధ్యక్షులు శేఖరమంత్రి ప్రభాకర్, భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం.వి. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## ఈవీఎంలు.. తస్మాత్ జాగ్రత్త

ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో సుదీర్ఘ ఎన్నికల ప్రక్రియలో మొదటి మూడు దశల పోలింగ్ విజయవంతంగా జరుగడం హర్షణీయం. దీంతో మొత్తం 543 లోక్‌సభ నియోజకవర్గాల్లోని 302 స్థానాల్లో ప్రజలు తీర్పు ఇచ్చినట్టయింది. మొదటి దశలో 91, రెండవ దశలో 97, మూడవ దశలో అతి ఎక్కువగా 115 స్థానాలకు పోలింగ్ జరుగడంతో మిగిలిన నాలుగు దశలలో ఇంకా 240 స్థానాల్లో మాత్రమే పోలింగ్ జరుగాల్సి ఉన్నది. మూడవ దశలోని స్థానాల్లో 2014 ఎన్నికల్లో సగటున 69.3 శాతం పోలింగ్ జరిగితే ఈసారి 66 శాతానికి తగ్గడం గమనార్హం. పశ్చిమబెంగాల్‌లో కొన్ని హింసాత్మక ఘటనలను మినహాయిస్తే పోలింగ్ ప్రశాంతంగానే జరిగింది. తూర్పు త్రిపుర స్థానంలో రెండవ దశలో పోలింగ్ జరుగాల్సింది. కానీ పరిస్థితి అనుకూలంగా లేకపోవడంతో ఎన్నికల కమిషన్ పోలింగ్‌ను వాయిదా వేసి మూడవ దశలో నిర్వహించింది. జమ్ముకశ్మీర్‌లో భద్రతా ఏర్పాట్లు, పోలింగ్ శాతం ఆ రాష్ట్ర పరిస్థితికి అద్దం పడుతున్న ది. అనేక వర్ధమాన దేశాలు నిరంకుశత్వంలో, సైనిక పాలనల్లో మగ్గిపోతున్న దశలో, అనేక సుడిగాలుల నుంచి ప్రజాస్వామ్య ప్రమిదను అపురూపంగా కాపాడుకున్న ఘనత భారతీయ సమాజానిది. అయినా మన ప్రజాస్వామ్యం ఇంకా పరిణతి చెందవలసి ఉన్నదని ఇటీవలి పోకడలను బట్టి తెలుస్తున్నది. మతాలు, కులాలవారీగా ఓటర్లను రెచ్చగొట్టి లబ్ధి పొందాలనుకునే ధోరణి ఈ మొదటి మూడు దశల్లోనూ కనిపించింది. ఎన్నికల కమిషన్ కొంత కఠినంగా వ్యవహరించినప్పటికీ పరిస్థితిలో పెద్దగా మార్పు లేదు. మిగతా దశల పోలింగ్‌లలోనైనా రాజకీయ పార్టీలు సంయమనం పాటించాలె. రాజకీయపక్షాలు తాము ఓడిపోతామనే భయం ఏర్పడినప్పుడల్లా గతంలో రిగ్గింగ్ జరిగిందని ఆరోపించేవారు. ఇప్పుడు ఈవీఎంలపై నెట్టివేస్తున్నారు. ఇటీవల మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు జరిగిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ఈవీఎంలపై ఆరోపణలు చేసింది. కానీ ఎన్నికల్లో బీజేపీ వ్యతిరేక ఫలితాలు వచ్చాయి. ఈ లోక్‌సభ ఎన్నికల్లో కూడా కొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులు ఈవీఎంలపై అనుమానాలు పొడసూపే ప్రకటనలు చేస్తున్నారు. ఇటువంటి వ్యాఖ్యల ద్వారా వారికి రాజకీయ లబ్ధి ఏమేర జరుగుతుందో తెలువదు కానీ, మన ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం సడలే ప్రమాదం ఉంది. ఎన్నికల సందర్భంగా ఓటర్లు ఎంతో పరిణతితో వ్యవహరించినప్పటికీ, రాజకీయ నాయకులే హుందాగా ప్రచారం చేయకుండా దిగజారుడు వ్యాఖ్యలు చేయడం ఈ మొదటి మూడు దశల్లో కనిపించింది. రాజకీయాలలో మహిళల సంఖ్య ఇప్పటికే తక్కువగా ఉన్నది. రాజకీయ కుటుంబాల నుంచి కొందరు, సినీరంగం ద్వారా ప్రాచు ర్యం పొందినవారు మరికొందరు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. స్వయంగా ఎదిగివచ్చినవారూ ఉన్నారు. ఏ కారణాల రీత్యా రాజకీయా ల్లో ప్రవేశించినప్పటికీ, వారు ఎంతవరకు సమర్థులనేది నిర్ణయించేది అంతిమంగా ఓటర్లే. కానీ రాజకీయాలలోకి దిగిన మహిళలను ఆదరించి మిగతా మహిళలు స్ఫూర్తి పొందేలా చేయవలసిన బాధ్యత సమాజం మీద ఉన్నది. రాజకీయ నాయకులపై ఈ బాధ్యత మరింత ఎక్కువగా ఉంటుంది. కానీ వారికి తగిన గౌరవం ఇవ్వకపోగా కించపరిచే వ్యాఖ్యలు చేయడం వెనుకబాటుతనానికి సూచిక. ప్రత్యర్థులపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయవద్దని ఎన్నికల కమిషన్ హెచ్చరికలు జారీచేయవలసి వచ్చింది. దేశ రాజకీయాల్లో నెహ్రూ కుటుంబం పాత్ర తెలిసిందే. ఇం దిరాగాంధీ దేశ చరిత్రలోనే బలమైన ప్రధాని. అయినా ప్రియాంక క్రియాశీల రాజకీయాల్లోకి అడుగుపెట్టగానే ఆమెకన్నా అందమైన నటీమణులున్నారంటూ వ్యాఖ్యలు చేసినవారున్నారు. ఉత్త ర ముంబయి నియోజకవర్గం నుంచి ప్రముఖ నటి ఊర్మిళ పోటీ చేస్తున్నారనగానే ఆమెపై హీనమై న వ్యాఖ్యలు మొదలయ్యాయి. మీడియా కూడా వివిధరంగాలలో వారికున్న పరిజ్ఞానం, రాజకీ య భావజాలం గురించి చర్చించకుండా, వ్యక్తిగత అంశాలకు ప్రాధాన్యం ఇవ్వడం పరిపాటి అయింది. ఈ ఎన్నికలలో కనిపించిన మరో విపరీత పోకడ ఈవీఎంలపై అనుమానాలను రేకెత్తించడం. రాజకీయపక్షాలు తాము ఓడిపోతామనే భయం ఏర్పడినప్పుడల్లా గతంలో రిగ్గింగ్ జరిగిందని ఆరోపించేవారు. ఇప్పుడు ఈవీఎంలపై నెట్టివేస్తున్నారు. ఇటీవల మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు జరిగిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ఈవీఎంలపై ఆరోపణలు చేసింది. కానీ ఎన్నిక ల్లో బీజేపీ వ్యతిరేక ఫలితాలు వచ్చాయి. ఈ లోక్‌సభ ఎన్నికల్లో కూడా కొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులు ఈవీఎంలపై అనుమానాలు పొడసూపే ప్రకటనలు చేస్తున్నారు. ఇటువంటి వ్యాఖ్యల ద్వారా వారికి రాజకీయ లబ్ధి ఏమేర జరుగుతుందో తెలువదు కానీ, మన ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం సడలే ప్రమాదం ఉంది.

# నీరవ్ మోదీకి బెయిల్ నిరాకరణ



లండన్: పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను వేలకోట్లకు మోసగించి విదేశాలకు పారిపోయిన ఆర్థిక నేరగాడు, వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీకి యూకే కోర్టులో చుక్కెదురైంది. బెయిల్ కోసం అతడు పెట్టుకున్న అభ్యర్థనను కోర్టు తిరస్కరించి తదుపరి విచారణను మే 24కు వాయిదా వేసింది. లండన్‌లో ఆశ్రయం పొందుతోన్న నీరవ్‌ను పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. గత నెలలో అరెస్టయిన దగ్గరి నుంచి అతడిని సౌత్ వెస్ట్ లండన్‌లోని వాండ్స్‌వర్త్ జైల్లో ఉంచారు. వీడియో కాల్ ద్వారా బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపి అతడి అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది.

ఇదిలా ఉండగా, ముంబయిలోని ప్రత్యేక న్యాయస్థానం ఆదేశాల మేరకు నీరవ్ మోదీ, అతడి బంధువు మోహుల్ ఛోక్సికి చెందిన 13 కార్లను వేలం వేసే ప్రక్రియను ఈడీ ఎంఎస్‌టీసీ సంస్థకు అప్పగించింది.

గురువారం నిర్వహించిన వేలం ద్వారా ఈడీ రూ.3.29 కోట్లను రాబట్టింది. ఇప్పటికే అతనికి సంబంధించిన పెయిటింగ్స్‌ను వేలం వేసిన సంగతి తెలిసిందే.

# అది ప్రియాంక నిర్ణయమే : పిత్రోడా



లండన్: పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను వేలకోట్లకు మోసగించి విదేశాలకు పారిపోయిన ఆర్థిక నేరగాడు, వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీకి యూకే కోర్టులో చుక్కెదురైంది. బెయిల్ కోసం అతడు పెట్టుకున్న అభ్యర్థనను కోర్టు తిరస్కరించి తదుపరి విచారణను మే 24కు వాయిదా వేసింది. లండన్‌లో ఆశ్రయం పొందుతోన్న నీరవ్‌ను పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. గత నెలలో అరెస్టయిన దగ్గరి నుంచి అతడిని సౌత్ వెస్ట్ లండన్‌లోని వాండ్స్‌వర్త్ జైల్లో ఉంచారు. వీడియో కాల్ ద్వారా బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపి అతడి అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది.

ఇదిలా ఉండగా, ముంబయిలోని ప్రత్యేక న్యాయస్థానం ఆదేశాల మేరకు నీరవ్ మోదీ, అతడి బంధువు మోహుల్ ఛోక్సికి చెందిన 13 కార్లను వేలం వేసే ప్రక్రియను ఈడీ ఎంఎస్‌టీసీ సంస్థకు అప్పగించింది.

గురువారం నిర్వహించిన వేలం ద్వారా ఈడీ రూ.3.29 కోట్లను రాబట్టింది. ఇప్పటికే అతనికి సంబంధించిన పెయిటింగ్స్‌ను వేలం వేసిన సంగతి తెలిసిందే.

అది ప్రియాంక నిర్ణయమే. తనపై పలు బాధ్యతలున్నందున ఒక సీటుకే పరిమితం కావడం సరైనది కాదని ఆమె భావించారు. పోటీకి దూరంగా ఉండాలని ఆమె తుది నిర్ణయం తీసుకున్నారు' అని పిత్రోడా తెలిపారు. కాగా, కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ ఆదేశిస్తే ఎన్నికల్లో తాను తప్పనిసరిగా పోటీ చేస్తానని ఇటీవల ప్రియాంక ప్రకటించడంతో నేరుగా ఆమె వారణాసి నుంచే ప్రధాని మోదీపై పోటీ చేస్తారనే ఊహాగానాలు చెలరేగాయి. ఎట్టకేలకు ఈ సస్పెన్స్‌కు కాంగ్రెస్ గురువారంనాడు తెరదించుతూ, వారణాసి నుంచి తమ అభ్యర్థిగా అజయ్ రాయ్ పేరును ప్రకటించింది. 2014తో సహా ఐదు సార్లు అజయ్ రాయ్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. కాగా, శుక్రవారంనాడు వారణాసి నుంచి ప్రధాని మోదీ నామినేషన్ వేశారు. మే 19న జరిగే తుది విడత ఎన్నికల్లో భాగంగా వారణాసిలో పోలింగ్ జరుగుతుంది.

# ఆసుపత్రిలో చేరిన ములాయం సింగ్

లక్నో: సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్ అస్వస్థతతో లక్నోలోని పీజీఐ ఆసుపత్రిలో శుక్రవారంనాడు చేరారు. వైద్యులు ఆయనకు చికిత్స అందిస్తున్నారు.ములాయం సింగ్‌కు చెప్పుకోదగిన ఆరోగ్య సమస్య ఏమీ లేవని, కొద్ది గంటల్లోనే డిశ్చార్జ్ చేస్తామని పీజీఐ వైద్యులు తెలిపారు. రొటీన్ చెకప్ కోసమే ఆయన ఆసుపత్రిలో చేరినట్టు చెప్పారు. గాస్ట్రో, న్యూరోలాజికల్ సమస్యలను ములాయం తమ దృష్టికి తేవడంతో ఆయనను అడ్మిట్ చేసుకుని వైద్య పరీక్షలు జరుపుతున్నామని తెలిపారు. 79 ఏళ్ల ములాయం సింగ్ ఈ లోక్‌సభ ఎన్నికల్లో యూపీలోని మెయిన్‌పురి నుంచి పోటీలో ఉన్నారు.

## *గౌతమ్ గంభీర్‌కు 2 ఓటర్ ఐడీలు..ఆయనకు ఓటేయొద్దు : కేజ్రీవాల్*



న్యూఢిల్లీ: ఈస్ట్ ఢిల్లీ లోక్‌సభ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి గౌతమ్ గంభీర్‌కు ఓటు వేసి ప్రజలు తమ ఓటును వృథా చేసుకోవద్దని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఓ ట్వీట్‌లో కోరారు. ఢిల్లీలోని రెండు వేర్వేరు నియోజకవర్గాల నుంచి రెండు ఓటర్ ఐడీలను గౌతమ్ గంభీర్ కలిగి ఉన్నట్టు ఆప్ ఈస్ట్ ఢిల్లీ లోక్‌సభ అభ్యర్థి అతిషి ఆరోపించిన కొద్ది సేపటికే కేజ్రీవాల్ ఈ ట్వీట్ చేశారు. 'త్వరలోనే అనర్హత వేటు పడనున్న వ్యక్తికి ఓటు వేసి ప్రజలు తమ ఓటు హక్కును వృథా చేసుకోవద్దు' అని కేజ్రవాల్ తన ట్వీట్‌లో విజ్ఞప్తి చేశారు. గౌతమ్ గంభీర్‌పై త్వరలోనే అనర్హత వేటు పడనుందంటూ శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో అతిషి ట్వీట్ చేశారు. 'ఇవాళ కావచ్చు, ఆ తర్వాత కావచ్చు. రెండు ఓటర్ కార్డులున్న గౌతమ్‌పై అనర్హత వేటు పడటం ఖాయం. ఆయనకు ఓటు వేసి ప్రజలు తమ ఓటును వృథా చేసుకోవద్దని కోరుతున్నాను' అని ఆ ట్వీట్‌లో అతిషి కోరారు. ఢిల్లీలోని మొత్తం 7 లోక్‌సభ స్థానాలకు మే 12న పోలింగ్ జరుగనుంది.

## *గ్రూప్-3 పరీక్ష కీ విడుదల*

అమరావతి : గ్రూప్-3 (పంచాయతీ కార్యదర్శి-గ్రేడ్4) సర్వీసెస్ స్క్రీనింగ్ టెస్ట్‌కు సంబంధించిన ప్రాథమిక కీ గురువారం విడుదలైంది. ఈ నెల 21న ఏపీపీఎస్సీ ఈ పరీక్ష నిర్వహించింది. పార్ట్-ఏ, పార్ట్-బీల్లోని మొత్తం 150 ప్రశ్నలు(తెలుగు, ఇంగ్లీషు), వాటి సమాధానాలతో ప్రాథమిక కీని వెబ్‌సైట్లో పొందుపరిచినట్లు ఏపీపీఎస్సీ తెలిపింది. కీపై అభ్యంతరాలుంటే..

సెల్ఫ్ అటెస్టెడ్ హాల్‌టికెట్‌ను జతపరుస్తూ.. మే 2వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు హార్డ్ కాపీ రూపంలో అభ్యంతరాలను పంపాలని ఏపీపీఎస్సీ సూచించింది. ఈ-మెయిల్, వాట్సాప్, ఎస్ఎంఎస్, ఫోన్ తదితర రూపాల్లో అభ్యంతరాలు పంపవద్దని సూచించింది. పోస్టల్ ఆలస్యానికి తమ బాధ్యత లేదని స్పష్టం చేసింది.

# సమయం (కవి సమయం)

## 'లేవండి... మేల్కొనండి...'

జాతిని మేల్కొల్పి
జన్మించి
మనిషికి మూఢ విశ్వాసం
ప్రబల శత్రువని
మనసుని బలహీనపరచే
వినాశనకారి అని తెల్పి
వీటిని అధిగమింప
దివ్య ఉపనిషత్తులను
ఆశ్రయించమని
ప్రబోధించి
స్పందించే హృదయం
ఆలోచించే మెదడు
సహాయ పడే గుణం
యువతకు ప్రథమ లక్షణమని
ఓ... నా ధీర వత్సలారా...
లేవండి... మేల్కొనండి...
మహత్కార్యాలు సాధించడానికే
మనం జన్మించామని
యువకులను సంఘటిత పరచడానికి
తాను జన్మించానని
ఎలుగెత్తి చెప్పిన
మార్గదర్శకుడు
వివేకానందుడు.

...రచయిత
ఆర్.శంకర్

# పంచాంగం

మాసం : చైత్ర ; తిథి : అష్టమి సా.5.21; శ్రవణం రా.2.29; ఉ.శే.వ.6.18వ | శనివారం 27 -04 -2019

**మేషం** : విద్యార్థులకు హడావుడి, తొందరపాటు తగదు. పెద్దల సలహను పాటించండి మీ గౌరవాన్ని నిలబెట్టుకుంటారు. రాబడికి మించిన ఖర్చులు తప్పనిసరి చెల్లింపులు వల్ల ఆటుపోట్లు తప్పవు. మీ సంతానం ఉన్నత విద్యల కోసం కొత్తకొత్త ప్రణాళికలు రూపొందిస్తారు. అవివాహితుల్లో నూత నోత్సాహం చోటుచేసుకుంటుంది. **వృషభం:** ఆర్థిక లావాదేవీలు, వ్యాపారాలు సంతృప్తికరంగా సాగుతాయి. ఇతరుల ముందు వ్యక్తిగత విషయాలు వెల్లడించడం మంచిది కాదని గమనించండి. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. విద్యార్థుల మొండివైఖరి ఎంతో చికాకు కలిగిస్తుంది. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. **మిధునం** : ఉద్యోగస్తులకు పైఅధికారుల నుంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. వాహనం నడుపునపుడు మెళకువ అవసరం. బంధుమిత్రులతో సఖ్యత నెలకొంటుంది. స్త్రీలకు ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తుతాయి. ప్రభుత్వ కార్యక్రమాలలోని పనులు వాయిదా పడతాయి. రాజకీయ నాయకుల పర్యటనల్లో ఇబ్బందులు ఎదుర్కొనక తప్పదు. **కర్కాటకం** : ప్రేమికుల మధ్య అభిప్రాయ భేదాలు తలెత్తుతాయి. ప్రయాణాలు చికాకు పరుస్తాయి. కొబ్బరి పండ్లు, పూల నిత్యావసర వస్తు వ్యాపారులకు స్టాకిస్టులకు కలిసిరాగలదు. హుందాగా మెలిగి అందరినీ ఆకట్టుకుంటారు. బంధువులతో సంబంధాలు మెరుగుపడతాయి. విద్యా సంస్థలలోని ఉపాధ్యా యులకు ఒత్తిడి అధికంగా ఉంటుంది. **సింహం** : ఉపాధ్యాయులకు యాజమాన్యం ఒత్తిడి అధికం. ప్రముఖుల కలయిక సాధ్యం కాదు. ఆహార వ్యవహారాల్లో మెలకువ వహించండి. అపరిచిత వ్యక్తులు తప్పుదారి పట్టించేం దుకు యత్నిస్తారు జాగ్రత్త వహించండి. మీ ప్రమేయం లేకున్నా మాటపడవలసి వస్తుంది. వైద్య రంగాల వారికి అన్ని విధాల కలిసిరాగలదు. **కన్య** : ఉపాధ్యా యులకు, మార్కెటింగ్ రంగాల వారికి ఒత్తిడి అధికమవుతుంది. అనుకోకుండా పాత బాకీలు వసూలవుతాయి. వ్యాపారాల్లో కొత్తకొత్త పథకాలతో కొనుగోలుదార్లను ఆకట్టుకుంటారు. బంధువుల నుంచి సమస్యలు తలెత్తుతాయి. స్త్రీలకు అయిన వారి నుంచి ఒక ముఖ్య సమాచారం అందుతుంది. **తుల** : హుందాగా మెలిగి అందరినీ ఆకట్టుకుంటారు. విద్యా సంస్థలోని వారికి ఒత్తిడి, తిప్పట అధికం. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాలకు ప్రోత్సహం లభిస్తుంది. విదేశాల్లోని అభిమానుల క్షేమసమాచారం ఆందోళన కలిగిస్తుంది. విద్యార్థులకు ఒత్తిడి, విశ్రాంతి లోపం వంటి చికాకులు ఎదురవుతాయి. **వృశ్చికం** :కుటుంబీకులతో కలిసి విందు వినోదాల్లో పాల్గొంటారు. చెల్లింపులు, చెక్కుల జారీలో జాగ్రత్త. దంపతుల మధ్య అకారణకలహం, చికాకులు తలెత్తుతాయి. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ బాధ్యతల్లో తప్పిదాలు దొర్లే సూచనలు ఉన్నాయి. దళారులు, బోగస్ సంస్థల పట్ల అప్రమత్తంగా ఉండాలి. **ధనుస్సు** : స్త్రీలకు తల కళ్లు నరాలకు సంబంధించిన చికాకులు అధికమవుతాయి. కోర్టు వాజ్యాలు ఉపసంహరించుకుంటారు. మీ అతిథి మర్యాదలు అందరినీ సంతృప్తిపరుస్తాయి. నిరుద్యోగులకు ఉపాధి పథకాల్లో క్రమంగా నిలదొక్కు కుంటారు. చిన్ననాటి పరిచయస్తులను కలుసుకుంటారు. ఉమ్మడి వెంచర్లు, లీజు, ఏజెన్సీలకు అనుకూలం. చిన్నతరహా పరిశ్రమలలో వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. క్రయ విక్రయాలు సామాన్యం. **మకరం** : సహోద్యోగుల సాయంతో ఒక సమస్య నుంచి బయటపడతారు. రుణాల కోసం అన్వేషిస్తారు. స్త్రీలకు నరాలు, కళ్లు దంతాలకు సంబంధించిన సమస్య లెదురవుతాయి. మీ సంతానం మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. ఆలయాలను సందర్శిస్తారు. **కుంభం** : కుటుంబ ఆర్థిక విషయాలు గోప్యంగా ఉంచండి. పొదుపు చేయాలన్న ఆలోచన ఫలించదు. హోటల్, కేటరింగ్ రంగాల్లో వారు పనివారితో ఇబ్బందులు ఎదుర్కొంటారు. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధిక మవుతాయి. బ్యాంకు పనుల్లో జాప్యం వల్ల ఇబ్బందులెదుర్కొంటారు. దూర ప్రయాణాలు అనుకూలిస్తాయి. స్వర్ణకారులు, బంగారు వ్యాపారులకు పని వారలతో చికాకులు తప్పవు. **మీనం** : గృహంలో ప్రశాంతత నెల కొంటుంది. రోజువారీ ఖర్చులే ఉంటాయి. పొదుపు పథకాలపై దృష్టిసారిస్తారు. సంబంధాలు, పరి చయాలు బలపడతాయి. పనులు నెమ్మదించినా అనుకున్న విధంగా పూర్తి చేస్తారు. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం క్షేమం కాదు. సంతానం చదువుల పట్ల మరింత శ్రద్ధ

# ర్యాలి క్షేత్రానికి అందుకే ఆ పేరు వచ్చిందట!



శ్రీమహావిష్ణువు లోక కల్యాణం కోసం ధరించిన రూపాలలో జగన్మోహిని రూపం ఒకటి. దేవతల నుంచి అమృతాన్ని దక్కించుకోవడానికి అసురులు ప్రయత్నిస్తూ వుండగా, వాళ్లకి అమృత భాండం చిక్కకుండా చేయడం కోసం స్వామి జగన్మోహిని రూపాన్ని ధరించాడు. అలా స్వామి తాను అనుకున్న కార్యాన్ని పూర్తిచేసిన తరువాత, పరమశివుడి కంటపడతాడు. జగన్మోహిని సౌందర్య విశేషం సదాశివుడిని ఆశ్చర్యచకితుడిని చేస్తుంది. విష్ణు మాయ కారణంగా ఆకర్షితుడైన శివుడు .. జగన్మోహినిని అనుసరి స్తాడు. ఆయన వెంబడిస్తుండటం గమనించిన జగన్మోహిని తన నడక వేగాన్ని పెంచుతుంది. అలా హడావిడిగా ఆమె వెళుతూ వుండగా ఆమె తలలో తురుముకున్న పుష్పం ఒకటి 'రాలి' పడిపోతుంది. లోక కల్యాణం కోసం వచ్చిన జగన్మోహిని తలలోని పుష్పం 'రాలి' పడిన ప్రదేశం కనుక, ఈ ప్రదేశానికి 'ర్యాలి' అనే పేరు వచ్చిందననేది ఒక కథగా చెబుతారు. ఒకే మూలమూర్తికి ముందు భాగంలో కేశవస్వామి దర్శనమిస్తూ ఉండగా, వెనుక భాగంలో జగన్మోహిని రూపం కనిపిస్తుంది. తూర్పుగోదావరి జిల్లాలోని ఆత్రేయపురం మండలం పరిధిలో ఈ క్షేత్రం అలరారుతోంది. అత్యంత ప్రాచీనమైన ఈ క్షేత్రాన్ని దర్శించడం వలన, విశేషమైన ఫలితాలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తుంటారు.

# చెన్నకేశవస్వామి మహిమ!



శ్రీమహావిష్ణువు .. శ్రీచెన్నకేశవస్వామిగా ఆవిర్భవించిన క్షేత్రాలలో ఒకటిగా 'ఉల్లిపాలెం' కనిపిస్తుంది. కృష్ణా నది పరివాహక ప్రాంతంలోని మహిమాన్వితమైన క్షేత్రాలలో ఇది ఒకటిగా వెలుగొందుతోంది. 'నగరం' మండలంలోని ఈ క్షేత్రంలో శ్రీ భూ నీలాదేవి సమేత చెన్నకేశవస్వామి పూజాభిషేకాలు అందుకుంటూ వస్తున్నాడు. ఇక్కడ స్వామి కొలువుదీరడం వెనుకనే ఆయన మహిమ ఎంతటిదో తెలుస్తుంది. పూర్వం ఇక్కడి గ్రామంలోని జమీందారుకి కలలో స్వామివారు కనిపించి తన జాడ తెలియజేసి, తనని ఈ గ్రామంలో ప్రతిష్ఠించి పూజించమని చెప్పాడట. అయితే ఇది సాధారణమైన కలే అనుకుని ఆయన తన దైనందిన కార్యక్రమాల్లో నిమగ్నమై వున్నాడు. దాంతో మరుసటి రోజు రాత్రి ఆయనకి స్వామి మళ్లీ స్వప్నంలో కనిపించడమే కాకుండా, తాను చెప్పిన విషయాన్ని మరోమారు గుర్తుచేశాడట. అంతేకాకుండా వెంటనే తన మూర్తిని ఆ గ్రామానికి తరలించమంటూ తట్టి లేపాడట. అప్పుడు ఆయన ఆ పనికి పూనుకుని 'అల్లపర్రు'లోని స్వామివారి ప్రతిమను 'ఉల్లిపాలెం' చేర్చారట. అలా స్వామి తమ గ్రామానికి కోరి వచ్చాడు కనుక, ఇక్కడి ప్రజలంతా స్వామిని తమ ఇష్టదైవంగా భావిస్తుంటారు. అనునిత్యం ఆ స్వామిని కొలుస్తూ తరిస్తుంటారు.




## నీరు త్రాగలంటే కొన్ని దూరం మైళ్ళ నడల్సిందే



అరకులోయ : అరకు నియోజక వర్గంలో గల మారుమూల ప్రాంతం అయినా లోతేరు,తోటవలస, నంద ఇరగాయి, భస్కీ, తోక వలస డుంబ్రిగుడలో మండలాల్లో గల గుంటసీమ, అర్మ, లైగండ, ఇలా నియోజక వర్గంలో గల పెదబయలు, ముంచంగిపుట్టు అనంతగిరి ఏరియాలో గల మారుమూల గ్రామాల్లో మంచినీరు కోసం గుక్కెడు నీళ్ళు దొరక్క గిరిజనులు దాహంతో విల విల లాడిపోతున్న పట్టించుకునె నాధుడే కరవాయ్యరనీ, అరకులోయ సి.పి.ఎం బలపరిచిన శాసన అభ్యర్థి కిల్లో.సురేంద్ర ఆదివారం నాడు సందర్శించి,అరకులోయ నియోజక వర్గంలోగల ప్రతి మారుమూల గ్రామాల్లో గిరిజనులకు మంచినీరు అందేటట్టు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## రెండురోజులు పోలీసు క్రీడాపోటీలు

యానాం : పోలీసుశాఖలోని ఉద్యోగులకు మానసిక ఉల్లాసం, శారీరక ధృడత్వం నెలకొల్పేందుకు రెండురోజులు పాటు పోలీసు క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం యానాం రాజీవ్‌గాంధీ భీమ్‌లో ఎన్ఇసి జెట్టి హెలీప్యాడ్ వద్ద యానాం ఎస్పీ రచన్‌సింగ్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలను ముఖ్య అతిధిగా విచ్చేసి క్రీడలను ప్రారంభించారు. తొలిరోజు క్రికెట్ పోటీలో 4 జట్లు తలపడగా కానిస్టేబుల్ జట్టు, ఐఆర్‌బి కానిస్టేబుల్ జట్లు ఫైనల్‌కు చేరుకున్నారు. వాలీబాల్, అలాగే మహిళలకు ముగ్గులు, మ్యూజికల్ ఛైర్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు మున్సిపల్ కమిషనర్ జి.గౌరి సరోజ విచ్చేసి పోలీసు క్రీడాకారులకు పరిచయం చేశారు. శనివారం జరగనున్న ఫైనల్ పోటీలలో గెలుపొందిన విజేతకు బహుమతులు ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో సిఐ భక్తవత్సలం, ఎస్ఐలు సురేష్, శేరు నూకరాజు, బడుగు కనకారావు, సుమారు 178 పోలీసు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై కొబ్బరి బోండాలు వేయెద్దు

### మున్సిపల్ కమిషనర్ రవిబాబు



నర్సీపట్నం : రోడ్లపై కొబ్బరిబోండాలను వేయవద్దని నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ పి.రవిబాబు అన్నారు. శుక్రవారం కొబ్బరి బొండం వ్యాపారస్తులతో మాట్లాడుతూ వ్యాపారులందరూ కొబ్బరి బోండాలు ముక్కలు చేసి రోడ్ల మీద పడవేయడం వల్ల ఆ బండాల్లో నీరు చేరి దోమలు పెరుగుతున్నాయన్నారు. అలాగే కాలువల్లో కొబ్బరి బోండాలు పడవేయడం వల్ల కాలువ నీరు పాక నిల్వ ఉండి దోమలు పెరుగుతున్నాయన్నారు. అందువల్ల అనా రోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. కావున కొబ్బరి బోండాలు ముక్కలు చేసి వారి వద్దే భద్రపరిచి మున్సిపాలిటీ వారికి అప్పగించాలన్నారు. రోడ్లపైన ఇతర బహిరంగ ప్రదేశాల్లో వాటిని వేసినట్లు అయితే ప్రజాఆరోగ్య చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## పరిసరాలను పరిశుభ్రతో ఆరోగ్యం

### - జిల్లా కలెక్టర్ హరిజవహర్‌లాల్



విజయనగరం : పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్ అన్నారు. శుక్రవారం ఉదయం రాజీవ్ స్టేడియం పరిసరాల ఆవరణలో చెత్తా, చెదారం, ప్లాస్టిక్ కవర్లు, పిచ్చిమొక్కలు తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ హరిజవహర్‌లాల్ మాట్లాడుతూ ఇళ్లేకాదు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలనే స్ఫూర్తితో ప్రతీ ఒక్కరూ పనిచేయాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ఎంత ముఖ్యమో, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం కూడా అంతే ముఖ్యంగా భావించాలన్నారు. పలు వ్యాధులకు మూలకారణం అపరిశుభ్ర వాతావరణమని, స్వచ్ఛభారత్ కార్యక్రమంలో దీనిని నియంత్రించాలని కోరారు. పరిసరాల పరిశుభ్రత బాధ్యత ప్రతీ ఒక్కరిదన్నారు. కాలనీ అసోసియేషన్లు స్వచ్ఛభారత్ స్ఫూర్తితో వారి పరిసరాలను శుభ్రపరుచుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత ప్రజలందరి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందన్నారు. చెత్తా, చెదారాలను కాలువల్లో, రోడ్లపై వేయకుండా, తడి, పొడి చెత్తలను వేరుచేసి పురపాలక వాహనాలకు అందజేయాలని సూచించారు. పర్యావరణం పరంగా ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పుల ప్రభావం అందరిపై పడుతుందని, దీని పట్ల ప్రతీఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వీలైనంతమేరకు కాలుష్య కారకాలను వాడకుండా అందరూ దృష్టిసారించాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పొంచివున్న ముప్పుపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. నిత్య జీవితంలో ప్లాస్టిక్ ఎంతగా అవసరం ఉన్నా, దానివల్ల తలెత్తే దుష్పరిణామాల విషయంలో ఏమాత్రం ఏమరపాటు వద్దని అన్నారు. మొక్కలు పెంపకం, వాటి రక్షణకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పెంచినప్పుడే మంచి పలితాలు మరింత ఆశాజనకంగా ఉంటాయన్నారు. ప్రస్తుతం ఉన్నవాటికి తోడుగా రానున్న తరాలకు అవసరమయ్యేవిధంగా చెట్లను పెంచాలన్న ఆలోచన ప్రతీ ఒక్కరిలో రావాలన్నారు. అనంతరం పాల ఆసుపత్రి పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ, ఎంహెచ్ఓ డా.దీపక్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఈనెల 29న దేవరాపల్లిలో అంబేద్కర్ 'జాతర'

దేవరాపల్లి : భారతరత్న బాబా సాహెబ్ డా "బి .ఆర్ .అంబేద్కర్ 128 వ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 29 న దేవరాపల్లిలో అంబేద్కర్ జాతర మహోత్సవం నిర్వహిస్తున్నట్లు స్థానిక అంబేద్కర్ యూత్ సంఘము అధ్యక్షులు కాటపల్లి అప్పారావు తెలిపారు. ఎస్‌సి కాలనీలో సోమవారం జాతర మహోత్సవ కరపత్రాన్ని సంఘ సభ్యులు విడుదల చేశారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లడుతూ ప్రపంచ దార్శినికుడు, భారత రాజ్యాంగ నిర్మాత డా "అంబేద్కర్ జయంతి (జాతర )కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు .సోమవారం ఉదయం కాలనీలో అంబేద్కర్ విగ్రహం వద్ద నీలిజెండా ఆవిష్కరణ, సామజిక భవనంలో గ్రంధాలయం ప్రారంభం ,10 గంటలకు అంబేద్కర్ చిత్రపటంతో భారీ ఊరేగింపు జరుగుతుంద న్నారు. అనంతరం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో అంబేద్కర్ విగ్రహం వద్ద నూతనంగా నిర్మించిన స్టీల్ మెట్లు అవిష్కరణ, పూలమాలలు అలంకరణ, సభా కార్యక్రమం ఉందన్నారు. అదే రోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి భారీ అన్న సంతర్పణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు కంకడల సన్నిబాబు, కాటపల్లి నాగభూషణం, కాటపల్లి అచ్చిబాబు, ఉల్లి చింతలు, సబ్బవరపు సన్నిబాబు తదితరులు పాల్గొన్నారు.

## 28న రాజాం రచయితల వేదిక సమావేశం

రాజాం : ఈనెల 28 ఆదివారం ఉదయం 9-30 గంటలకు రాజాం రచయితల వేదిక సమావేశం జరుగుతుందని రచయితల వేదిక నిర్వాహకుడు గార రంగనాథం తెలిపారు. స్థానిక విద్యా నికేతన్ పాఠశాలలో జరిగే సమావేశంలో ప్రముఖ సాహితీవేత్త, కవి నేతేటి గణేశ్వరరావు 'పద్యనాటకాలు-తిరుపతి వేంకట కవులు' అనే అంశంపై ప్రసంగిస్తారు. సభ్యులు స్వీయ రచనలు వినిపిస్తారని అన్నారు. కవులు, రచయితలు, పండితులు, తెలుగు భాషాభిమానులు అందరూ హాజరు కావాలని రంగనాథం కోరారు.

## భీమిలి, తగరపువలసలో వున్న శ్మశాన వాటికలకు మౌలిక వసతులు

భీమునిపట్నం : భీమిలి, తగరపువలస శ్మశాన వాటికలను 2కోట్ల 40లక్షలతో ఆధునీకరణ చేయనున్నట్లు భీమిలి జోనల్ కమి షనర్ సి.హెచ్.గోవిందరావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమిలి, తగరపువలస లలో శ్మశానవాటికలు అన్ని మౌలిక సదుపాయాలు మెరుగుపరచడానికి ప్రతిపాదనలు తయారుచేసి టెండర్లు పిలిచామని త్వరలోనే పనులు మొదలు పెడతామని అన్నారు. శ్మశాన వాటికలలో వచ్చే వారికీ వెయిటింగ్‌హాల్‌లు, స్థానాపు గదులు, టాయిలెట్ లు,షెల్టర్లు, మొక్కల గార్డెన్‌లు, రోడ్స్ మొదలగు సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు.

## ఎక్కడవుందో తారక...టీజర్ రిలీజ్



విజయనగరం : సృజన..నూతన ఉత్సాహం...సరికొత్త ఆలోచనతో కథని తయారుచేయడంలో యువకులు ముందుంటున్నారని సాక్ష్యం చెబుతున్నాది "ఎక్కడ ఉందో తారక" సినిమా. స్థానిక యువకులు నలుగురు కలిసిశారు. గత మూడేళ్ళగా సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. అందులోంచి వచ్చిందే దర్శకులు జ్ఞానదీప్ కుమార్ దినవహి ఆ ఆలోచనలోంచి వచ్చిన మూవీ ఇది. ఒక ప్రేమ జంట.. కామన్...విడిపోవడం..మరీ కామన్ కానీ, అక్కడే కథని తన తెలివితేటలతో కథారచయిత మలుపు తిప్పాడు. శాస్త్రీయంగా మనం ఎంత ఎదిగినా వైద్యపరంగా ఎన్ని మందులు కనిపెట్టినా ఇంకా చాలా వ్యాదులకు మందులు అందుబాటులోకి రాలేదు. అలాంటి వ్యాధి వస్తుంది హీరోకు. కొన్ని సంఘటనలు మాత్రము మర్చిపోతాడు. దానికి వైజ్ఞానిక వైద్య శాస్త్రాలు కారణాలు కనిపెట్టలేదు. ఆ వ్యాధితో హీరో హీరోయిన్ల మధ్య సస్పెన్సతో సాగిన చిత్రీకరణ సుమారు 2.15 నిమిషాల నిడిమిగల సినిమాగా మారింది. ఈ సినిమా టైటిల్ టీజర్‌ను శుక్రవారం విడుదల చేశారు. ఆసక్తికరంగా ఉన్న ఈ టీజర్ కొద్ది నిమిషాల్లో వేల లైక్‌లకు చేరుకుంది. నిర్మాత మురళీధర్ దినవాహి, మరియు అభిరామ్ కొంపెల్ల, ఛాయాగ్రహణం: అశోక్ డబ్బీర్, కూర్పు : ఎం.నవీన్ కుమార్, ఎం.జగదీప్ కె.కె., దర్శకత్వ శాఖ అఖిల్ ఖండవిల్లి, ఎం.నవీన్ కుమార్. వంశీకాంత్ రేఖాన సంగీతంతో సహకారం అందించిన ఈ సనిమా త్వరలో మార్కెట్‌లోకి వస్తుంది.

## బాణా సంచా బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ



సబ్బవరం : గుల్లేపల్లిలో బాణా సంచా బాధిత కుటుంబానికి తహశీల్ధార్ కె.రమాదేవి నిత్యావసర సరుకులు పంపిణీ చేసారు. మండలంలోని గుల్లేపల్లి గ్రామంలో శుక్రవారం గత నెలలో జరిగిన బాణా సంచా అగ్ని ప్రమాదంలో మరణించిన దాసరి సత్యం కుటుంబానికి మధర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలోతహశీల్ధార్ కె.రమాదేవి చేతుల మీదుగా 75 కేజీలు బియ్యం నిత్యావసర సరుకులు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా తహశీల్ధార్ కె.రమాదేవి మాట్లాడుతూ మండలంలో మండలంలో మధర్ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను ప్రశంసించారు. దీనిని ఆదర్శంగా తీసుకుని ప్ర జలకు సేవ చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గండి దేముడు, ఎస్సై ప్రభాకరరెడ్డి, బి.నర్శింగరావు, సూర్యనారాయణ, ఎంపిటిసి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను సాధించి తీరుతాం



మధురవాడ : ఏపీఎస్‌ఆర్టీసీ లో ట్రేడ్ యూనియన్ ఎన్నికల తర్వాత విజయోత్సవ ర్యాలీని ప్రారంభించారు అందులో భాగంగా విశాఖ జిల్లా మధురవాడ డిపో కార్మికుల ఆధ్వర్యంలో ఏపీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రటరీ పలిశెట్టి దామోదర్‌తో కలిసి ఘనంగా వుడా కాలనీ నుంచి మధురవాడ డిపో వరకు ర్యాలీని నిర్వహించారు అనంతరం కార్యదర్శి దామోదర్ కార్మికులతో కలిసి మధురవాడ డిపో నీ సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం ఎల్లప్పుడూ అలుపెరగని కృషి చేస్తామని ప్రతి కార్మికులకు న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన హామీ లన్నీ నెరవేర్చడం ఆనందంగా ఉందన్నారు లోటు బడ్జెట్ కార ణంగా ప్రస్తుత ఫిట్మెంట్ చార్జీలు 25 శాతం ఇస్తున్నారని అలాగే రాష్ట్రవ్యాప్తంగా 52 వేల మంది కార్మికులు ఉన్నారని ప్రతిరోజు సుమారు 75 లక్షల మంది ఆర్టీసీ సేవలను వినియోగించుకుంటున్నారని, ప్రతి ఏటా కొత్త బస్సులు ఏడు శాతం పెంచాల్సి ఉన్న గత పదేళ్లుగా అటువంటి పరిస్థితులు కనబడలేదని తెలిపారు అద్దె బస్సుల, ప్రైవేటీకరణ ద్వారా సంస్థను నిర్వీర్యం చేస్తే సంస్థ పరిరక్షణ కొరకు ఎటువంటి ఆందోళన కైనా సిద్ధమని అవసరమైతే సమ్మె కు కూడా వెనకాడబోమని ఈ సందర్భంగా తెలిపారు, ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా రీజనల్ అధ్యక్షుడు యూ స్ నారాయణ, కార్యదర్శి సురేష్ నాయుడు జాయింట్ సెక్రెటరీ భానుమూర్తి, మధురవాడ డిపో అధ్యక్షుడు ఎల్ డి ప్రసాద్, కార్యదర్శి సి హెచ్ ఎస్ నాయుడు, డివిజనల్ కార్యదర్శి వై రాము, ఎమ్మెస్ రావు తదితరులు పాల్గొన్నారు

## కళాకారులతో సాంస్కృతిక వైభవం

విశాఖపట్నం : డాబాగార్డెన్స్ ప్రేమ సమాజం మినీ సమావేశ మందిరంలో విశాఖ కల్చరల్ ఆర్గనైజేషన్స్ 25 కళా సంస్థల మేలికలయికతో ఇటీవల కాలంలో 'కళాకారుల-కళావైభవం' పేరిట 3 రోజులపాటు చక్కని సినీ సంగీత కార్యక్రమాలను నిర్వహించినాము. కళా వైభవంలో పాల్గొని తమ ప్రతిభా పాటవాలను నిరూపించుకున్న కళాకారులందరిని డాబాగార్డెన్స్ ప్రేమ సమాజం మినీ సమావేశ మందిరంలో ఘనంగా సత్కరించినాము. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కళారంగ ప్రముఖులు కొణతాల రాజు హాజరైనారు. అనంతరం ఆయన కళాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కళాకారులతో సాంస్కృతిక వైభవం ఏర్పడుతుందని పేర్కొన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలు కళాకారులతోనే వెల్లివిరుస్తాయని తెలిపారు. మూడు రోజులపాటు చక్కని సినీ సంగీత కార్యక్రమాలు నిర్వహించిన సంస్థాధినేతలను ప్రశంసించారు. ప్రముఖ ఆధ్మాతికవేత్త మెలోడి క్రియేటర్స్ కార్యదర్శి ఎం.వి. రాజశేఖర్ మాట్లాడుతూ కళాకారుల ఐక్యతకు నిదర్శనంగా కళాకారుల కళా వైభవం నిలిచిందన్నారు. పాల్గొని గాత్ర ధారణ చేసిన గాయనీ గాయకులకు, వాద్య కళాకారులకు కృతజ్ఞతలు తెలిపారు. వీరితో పాటు మెలోడి క్రియేటర్స్ అధ్యక్షులు సిహెచ్.వి.సత్యనారాయణ ఎస్.ఎస్.ఎస్.రాజు, ఎం.మాధవరావు, చెన్నా తిరుమలరావు తదితరులు పాల్గొని వారి మాటలతో ప్రశంసించి, ధన్యవాదాలు తెలిపారు. పాల్గొన్న ప్రతి కళాకారునికి ప్రశంసాపత్రం, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించడమైనది. ఈ కార్యక్రమంలో మెలోడి క్రియేటర్స్ అధ్యక్షులు సిహెచ్.వి.సత్యనారాయణ ఎస్.ఎస్.ఎస్.రాజు, ప్రొగ్రామ్ కన్వీనర్స్ ఎం.వి.రాజశేఖర్, ఎం.మాధవరావు, మీడియా ఇన్‌చార్జ్ చెన్నా తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## రైస్‌గౌడన్‌లలో బియ్యం తనిఖీలు



యానాం : పౌర సరఫరా శాఖ ద్వారా దారిద్ర్య రేఖకు దిగువనున్న పేదలు అన్ని వర్గాల ప్రజలకు సరఫరా చేయనున్న ఉచిత బియ్యంను రైసు గౌడన్‌లలో వున్న వాటిని పరిపాలనాధికారి శివరాజ్‌మీనా పరిశీలించారు.శుక్రవారం స్థానిక సుముఖ వీరేశ్వర రైసు మిల్లు గౌడన్‌లో భద్రపర్చిన బియ్యం నాణ్యతను పరిశీలించారు.

బియ్యం నాణ్యతను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపిం చడానికి తనిఖీలు నిర్వహించారు. గత 3 నెల లుగా యానాంలో వున్న అన్ని రేషన్ కార్డు లకు ఉచిత బియ్యం అందని పరిస్థితి నెలకొంది. ఎన్నికల నియ మావళి అమలులో వుండటం, మరోపక్క పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడి వైఖరి వల్ల ఉచిత బియ్యం సరఫరాలో జాప్యం జరుగుతున్న నేపధ్యంలో తనిఖీలు జరపడం, బియ్యం పంపిణీకి రంగం సిద్ధమైందని ప్రజలు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ అధికారులు పాల్గొన్నారు.

## కులధృవీకరణ పత్రాల జారీలో లోపాలకు తావు ఇవ్వద్దు

### - రాష్ట్ర ఏక సభ్య కమిషన్ కన్సల్టెంట్ సుబ్రహ్మణ్యం



విజయనగరం: ఎస్సీ కుల ధృవీకరణ పత్రాల మంజూరులో ఎటువంటిలోపాలకు తావు ఇవకుండా అర్హులైన లబ్ధిదారులకు ధృవపత్రాలు అందివ్వమే కమీషన్ లక్ష్యమని రాష్ట్ర ఏక సభ్య కమీషన్ కన్సల్టెంట్ యు.సుబ్రహ్మణ్యం స్పష్టచేశారు. కుల ధృవీకరణ పత్రాలు మంజూరుపై అధ్యయనం చేసేందుకు శుక్రవారం విచ్చేసిన ఆయన ముందుగా గంట్యాడ తహసిల్దార్ కార్యాలయంలో ధృవపత్రాల విదానాన్ని పరిశీలించారు. మీ సేవ ద్వారా తహసిల్దార్ కార్యాలయానికి ఆన్‌లైన్ విధానంలోకి డిక్లరేషన్ సర్టిఫికెట్ తీసుకురావాలన్నారు. జిల్లా అంతటా ఒకే విధానం ఉండాలని అభిప్రాయ పడ్డారు. ఆన్‌లైన్ ద్వారా తప్పుడు ధృవపత్రం మంజూరు ఐతే అది ఏడాది తర్వాత కంప్యూటర్‌లో తొలగిస్తున్నారని దీని వల్ల ఏడాది తర్వాత కేసే వేసిన సందర్భాలున్నాయని తెలిపారు. ఆన్లైన్‌తో పాటు రికార్డులు కూడా కార్యాలయంలో ఉండటంతో సంతృప్తిని వ్యక్తం చేశారు. కులధృవీకరణతో పాటు, వయసునిర్ధారణ పత్రం రెవిన్యూ ద్వారా అందించవలసిన అవసరం లేదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రధానంగా మైగ్రేషన్, కులాంతర వివాహాలు, దత్తత తీసుకున్న సందర్భఆలకు సంబం ధించిన ఆయా సర్టిఫికెట్లుమజూరులో ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. ఆయా కుల ధృవీకరణ పత్రాల మంజూరుకు సంబంధించిన పలు అంశాలు ఆర్డీఓ జె.వి.మురళీ, తహసిల్దార్ ఎస్.లింగయ్య వివరించారు. నేరుగా కంప్యూటర్ ఆపరేటర్ వద్దకు వెళ్ళి ఏఏ నకళ్ళు జత పరుస్తున్నారో పరిశీలించారు. తదుపరి ఆర్డీఓ కార్యాయలయంలో రికార్డులు పరిశీలించారు. సర్టిఫికెట్లు మంజూరు చేసే విధానంపై పరిశీలన ఇప్పటికే కొన్ని జిల్లాల్లో పూర్తి అయిందని, తప్పుడు కుల ధృవపత్రాలు మంజూరు కాకుండా పారదర్శకంగా అందించేందుకు నిశిత పరిశీలన, పరిశోధన చేస్తున్నామన్నారు. ధృవపత్రాలు మంజూరులో ఏ ఇవిధంగా పిపిణీ చేస్తే లోపాలు తలెత్తకుండా ఉంటాయో అన్న కోనంలో పరిశోధన జరుటుతోందని చట్టంలో ఉన్న విధానాలు అమలు జరుగుతున్నాయో లేదో చూడాలని అన్నదే మా పరిశీలన అన్నారు. ఈ పర్యటనలో సాంఘిక సంక్షేమ శాఖ డి.డి సునీల్‌రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.తదుపరి స్థానిక ఆర్టీసి కాంప్లెకు వద్ద ఉన్న మీ సేవ కేంద్రాన్ని పరిశీలించారు. సంయుక్త కలెక్టర్ చంబర్లఓ జె.సి కె.వెంకటరమణారెడ్డిని కలిసి ధృవపత్రాల మంజూరుపై చర్చలు జరిపారు.

## రత్నగిరి పై త్వరలో అందుబాటులోకి రానున్న జలప్రసాదం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో త్వరలో భక్తులకు జలప్రసాదాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు.రాష్ట్రంలో ప్రధాన దేవాలయాలలో రాజు వేగేశ్న ఫౌండేషన్ వారు జల ప్రసాదాన్ని అందిస్తున్నారు. ఇప్పటికే అన్నవరం లో సెంట్రల్ రిజర్వేషన్ కార్యాలయము వద్ద మంచినీటి సరఫరా కేంద్రాన్ని గతంలోనే ఏర్పాటు చేయడం జరిగినది.ఇప్పుడు ప్రత్యేకంగా వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని భక్తులకు జల ప్రసాదాన్ని అందించాలనే సదుద్దేశ్యంతో స్వామివారి ప్రధానఆలయ మాడవీధులలో గోశాల ప్రక్కన, పశ్చిమ రాజగోపురం ప్రక్కన లక్ష్మీ నారాయణుల విగ్రహాల వద్ద ,రామాలయం ప్రక్కన దేవస్థానం మెయిన్ గెస్ట్ హౌస్ ప్రక్కన,తిరుమల లో మాదిరిగా మూడు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటుచేసి దాని ద్వారా భక్తులకు సత్యదేవా జల ప్రసాదాన్ని అందించేందుకు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. రానున్న వారం రోజుల్లో మిగిలిన పనులు పూర్తి చేసి జలప్రసాదాన్ని భక్తులకు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నారు.

## మే 3 న సత్యదేవుని హుండీలు లెక్కింపు

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో శ్రీ స్వామివారి హుండీలు ది.03-05-2019 తేదీన ఉదయం 7-30 ని.లకు తెరచుటకు,సదరు సొమ్మును బ్యాంకులో జమ చేయుటకు కార్యనిర్వహణాధికారి ఉత్తర్వులు మేరకు భక్తులకు,గ్రామస్థులకు తెలియజేయడమైనది.

## ఘనంగా వనదుర్గమ్మవారి ఆలయంలో చండీ హోమం



అన్నవరం.....తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో వనదేవతగా పూజలు అందుకొంటున్న వనదుర్గమ్మవారి గుడిలో శుక్రవారం ఘనంగా చండీ హోమం నిర్వహించారు.ఉదయం 9గం.లకు విఘ్నేశ్వరుని పూజా,పుణ్యవచనం అమ్మవారికి మూల,మంత్ర జపములు చండీ సప్తపతి పారాయణములు నిర్వహించారు.11గం.లకు పూర్ణహుతి గావించారు.పూజా కార్యక్రమాలు చల్లపల్లి. ప్రసాద్ శర్మ,కోంపెల్ల. మూర్తి, కూచిబోట్ల. ప్రసాద్ మరియు వేదపండితులు,అర్చకులు

నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో ఎం.వి.సురేష్ బాబు,ఏసి ఈరంకి.జగన్నాధరావు,చైర్మెన్ ఐవి.రోహిత్, పాలక మండలి సభ్యులు కొత్త.కొండబాబు, ఆలయ అధికారులు, సిబ్బంది,గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.వేదపండితుల వేదాశీస్సులు అనంతరం భక్తులకు తీర్థ,ప్రసాదాలు అందజేసారు.

## భద్రాద్రి రామయ్యకు ప్రత్యేక పూజలు

### వేసవిలో వచ్చే భక్తులకు కార్పెట్‌తో స్వాగతం

భద్రాచలం : రాఘవా మనోహరా పాహిమాం అంటూ భక్తులు దిక్కులు పిక్కటిల్లేలా కౌసల్య పుత్రుడికి చేతులెత్తి మొక్కారు. శ్రీకర శుభకరమైన రూపాన్ని దర్శించి పరవశించిపోయారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పండుగకు వెళ్లి.. పట్టాలపై శవమై..

-పదవ తరగతి విద్యార్థి దుర్మరణం.. -రైలు పట్టాలపై శవమైన వైనం

-ఏడాదిలో ఇద్దరు సోదరుల మృతి -కన్నీటిపర్యంతమైన కుటుంబం





గాజువాక:గ్రామదేవత పండుగలో సరదాగా గడపడానికి వెళ్లిన యువకుడు రైలు పట్టాలపై శవమై కనిపించటంతో స్థానికంగా కలకలం రేగింది.దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిధి అగనంపూడి నిర్వాసితకాలనీ దానబోయినపాలెం రైలుపట్టాలపై ఓ యువకుడి మృతదేహం ముక్కలుగా పడిఉండడంతో ఆ ప్రాంతమంతా విషాదఛాయలు అలుముకున్నాయి. ఘటనకు సంబంధించి దువ్వాడ జిఆర్పీ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం..ఉత్తరప్రదేశ్ కు చెందిన మనోజ్ గిరి కుటుంబం ఉపాధి నిమిత్తం పదేళ్లక్రితం నగరానికి వచ్చి ఇక్కడే స్థిరపడింది.మనోజ్ గిరి ఓ ప్రయివేటు కంపెనీలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తూ అగనంపూడి నిర్వాసిత దిబ్బపాలెం గ్రామంలో కుటుంబంతో కలిసి జీవిస్తున్నారు.మనోజ్ గిరి,రాణి దంపతుల పెద్దకుమారుడు ఆదిత్య గిరి(14) అగనంపూడి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతూ గత నెలలో పదవతరగతి పరీక్షలు రాశాడు.ఈ నేపథ్యంలో గురువారం స్థానిక డొంకాడలో గ్రామదేవత పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను చూసివస్తానని తల్లి రాణితో చెప్పి వెళ్లిన ఆదిత్య రాత్రి 11గంటలయినా ఇంటికి రాకపోవడంతో విదులు ముగించుకొని వచ్చిన మనోజ్ పండుగ జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి వెతికినా వెళ్లగా అక్కడ ఆదిత్య కనిపించకపోవటంతో స్నేహితులు,తెలిసిన వారిని వాకబుచేసి ఆచూకీ తెలియకపోవడంతో అక్కడే విధులు నిర్వహిస్తున్న పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు.స్నేహితుల ఇంటికి వెళ్లి ఉంటాడని భావించి ఇంటికి చేరుకున్న మనోజ్ కు శుక్రవారం ఉదయం ఇంటికి సమీపంలోని పట్టాలపై కుమారుని మృతదేహం ఉందన్న సమాచారం తెలిసింది.ఘటనలో మృతుడి తల,మొండెం రెండుగా విడిపోయి శరీరబాగాలన్ని నుజ్జుకావటం,ఆదిత్య సైకిల్ పట్టాల పక్కన ఉండటంతో బహిర్భూమికి వెళ్లిన సమయంలో రైలుఢీకొని ఉండవచ్చని స్థానికులు, పోలీసులు భావిస్తున్నారు. దువ్వాడ, రైల్వే పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని పంచనామా అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

**ఏడాది వ్యవధిలో ఇద్దరుసోదరుల దుర్మరణం..**

ఇదిలా ఉండగా గతయేడాది ఇదే సమయంలో ఆదిత్య తమ్ముడు, మనోజ్ చిన్న కుమారుడు అలోక్ గిరి ఆడుకుంటూ వడ్లపూడి రైలుపట్టాల వద్ద విద్యుత్ షాక్ కు గురై మృతి చెందాడు.

దీంతో ఏడాది వ్యవధిలో ఇద్దరు కుమారులను కోల్పోయిన ఆ కుటుంబం కన్నీరుమున్నీరుగా విలపించిన ఘటన చూసిన వారి హృదయాలను ద్రవింపచేసింది.ఇద్దరు కుమారులను కోల్పోయిన తల్లి..సోదరులను కోల్పోయిన చెల్లి గుండెలవిసేలా రోధిస్తున్న తీరు అందరినీ కంటతడి పెట్టించింది.

# ఝాన్సీ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం : తిప్పల నాగిరెడ్డి



గాజువాక : అన్ని దానాలకన్నా విద్యాదానం గొప్పదని గాజువాక వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తిప్పల నాగిరెడ్డి అన్నారు.శుక్రవారం 50వ వార్డు పరిధి కాకతీయకూడలి వద్ద ఝాన్సీ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఛారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో వైసిపి నాయకులు దొడ్డి రమణ అధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో చదవాలని అప్పుడే విద్యార్థులకు సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. చదుకోవాలని ఆశ ఉన్నా అవసరమైన ఆర్థిక స్తోమత లేక బాదపడుతున్న విద్యార్థులకు నేనున్నానంటూ ఝాన్సీ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వి.శ్రీనివాసరావు గత 11 ఏళ్లగా కొన్ని వందల మంది విద్యార్థులకు చేయూతనివ్వడం చాలా గొప్పవిషయమన్నారు.విద్యార్థుల జీవితాలలో వారి బంగారుభవిష్యత్తుకు 10వ తరగతి ఒక పునాది వంటిదని ఈ చారిటబుల్ ట్రస్టు ద్వారా 10 వ తరగతి ఉత్తీర్ణులై పాలిటెక్నిక్ చేయాలనుకునే విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం అలాగే అవసరమైన నగదుప్రోత్సహకం అందించడం వంటివి చేస్తున్న ట్రస్ట్ సేవలను ఆయన అభినందించారు.అనంతరం ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ దారిద్ర్యరేఖకు దిగువునఉన్న కుటుంబాలకు చెందిన విద్యార్థులకు తమ ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా సుమారు 200 మంది పేదవిద్యార్థులకు పుస్తకాలు,బ్యాగులు,నగదు ప్రోత్సాహకాలను అందజేశారు .ఈ కార్యక్రమమంలో వైసిపి నాయకులు మంత్రి.రాజశేఖర్,తుంపాల తాతారావు, ఉపాధ్యాయురాలు రమణి, రామునాయుడు, న్యాయవాది పి.నాగేశ్వరరావు,శ్రీను, మంత్రి మంజుల, ఎన్.ఎస్.ఎన్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యుజెఎఫ్ డైరీని ఆవిష్కరించిన ప్రముఖులు



అనకాపల్లి : స్థానిక వివేకానంద హాలులో ఉత్తరాంధ్ర సమాగ్రాభివృద్ధిలో మిడీయా పాత్ర అనే అంశంపై విజెఎఫ్ అధ్యక్షులు ఎంఆర్ఎస్ వర్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి వర్యులు దాడి వీరభద్రరావు, జై అనకాపల్లి సేన నాయకులు కొణతాల సీతారం, వైఎస్ఆర్ సిపి పార్లమెంట్ అభ్యర్ధి డాక్టర్ సత్యవతి, ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈసందర్బంగా దాడివీరభద్రరావు మాట్లాడుతూ విలువలతో కూడిన ప్రజా సమస్యలపై పోరాటం చేసే పత్రికలు కన్నా ఆయా ప్రధాన పార్టీల మనుగడకు కొమ్ముకాసే విదంగా పత్రికాయ యాజమాన్యాలు పనిచేస్తున్నాయని, ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. గత 40 ఏళ్ల ప్రజా పరిపాలనలో కన్నా ఈ నాలుగేళ్లలో ఏ ప్రభుత్వం చేయని, నిచాతి నీచమైన దుశ్చర్యాలకు ఈ ప్రభుత్వం పాల్పడిందన్నారు. పేపర్లు చదివించే విదంగా యాజమాన్యాలు ఉండాలి గాని, రాజకీయనాయకులకు కొమ్ముకాసే విదంగా ఉండకూడదని అన్నారు. జై అనకాపల్లి సేన నాయకుడు కొణతాల సీతారాం మాట్లాడుతూ పత్రికలు ద్వారా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పాత్రికేయల సంక్షేమానికిపాటు పడుతున్న విజెఎఫ్ అధ్యక్ష కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్ఆర్ పార్టీ అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్ధి డాక్టర్ సత్యవతి మాట్లాడుతూ వైఎస్ఆర్ పార్టీ అదికారంలోకి వచ్చిన వెంటనే ఉత్తరాంధ్ర జిల్లాల ఆర్ధికంగా విద్యాపరంగా వ్యవసాయ రంగంలో వెనుకబాటు తనంపై తన వంతు కృషి చేస్తానని అన్నారు. ప్రజల గొంతు పార్లమెంట్‌లో వినిపించే విదంగా, పోరాటం చేస్తానన్నారు. గిరిజన ప్రాంతాలలో మూడనమ్మకాలు విడనాడాలని, ప్రాణాంతక వ్యాదులు సంభవించినప్పుడు వైద్యానికి ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. రైతులు పండించే పంటలు గిట్టుబాటు ధర కల్పించినప్పుడే రాష్ట్రం, గ్రామాలు సస్యశ్యామలంగా ఉంటాయన్నారు. విజెఫ్ అధ్యక్షులు ఎమ్ఆర్ఎస్ వర్మ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల అన్ని రంగాలలో వెనుకబడి ఉందని, ఆయా పార్టీల రాజకీయ నాయకులు ఒత్తిడి తీసుకువచ్చి సమగ్ర న్యాయం జరిగే విదంగా అనేక మార్లు ఉత్తరాంధ్ర జర్నలిస్టు ఫ్రంట్ పోరాటాలు చేసిందన్నారు. సమగ్ర అభివృద్ధి కోసం, ఒక ప్రణాళిక బద్దంగా పనిచేసామని, అయితే రాజకీయ నాయకులు బడ్జెట్ కేటాయింపులో ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి తగినంత సహకారం అందివ్వలేమన్నారు. ఉత్తరాంధ్ర జర్నలిస్టు ఫ్రంట్ సంఘ సంక్షేమ , వెనుకబడిన ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధి కోసం గత ఆరేళ్లుగా డైరీని ఆవిష్కరిస్తూ వస్తున్నామని అన్నారు. స్థానిక సమస్యలపై కత్తిమీద సాముగా అక్షరమే ఆయుదంగా పనిచేస్తున్న పత్రిక విలేకర్లకు ఆయన అభినందనలు తెలియజేసారు. ఈసందర్బంగా 2019 ఉత్తరాంధ్ర జర్నలిస్టు ఫ్రంట్ డెరీనీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జర్నిలిస్టు ఫ్రంట్ అధ్యక్షులు వర్మ, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# 2027 నాటికి మలేరియా అంతం



నెల్లూరు : ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం వద్ద ర్యాలీని డీఎంహెచ్‌వో వర సుందరం ప్రారంభించారు. అనంతరం డీఎం హెచ్‌వో మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ 2027 నాటికి మలేరియా వ్యాధిని నిర్మూలిం చేందుకు నిర్ణయం తీసుకుందన్నారు. 2010 నుంచి 2015 వరకూ మలేరియా కేసులు 21 శాతం తగ్గు దల, మలేరియా మరణాలు 29 శాతం తగ్గుదల వచ్చిన తర్వాత పురోగతి కొంత మందగిం చిందన్నారు. దీనిని దృష్టిలో ఉంచు కొని డబ్ల్యూ హెచ్‌వో మలేరియా అంతం నాతో ప్రారంభం అనే నినాదాన్ని తీసుకొచ్చిం దన్నారు. జిల్లాలోనూ ఈ వ్యాధి తీవ్రత చాలా వరకూ తగ్గిందన్నారు. ప్రజలు అవగాహన పొంది దోమ కాటుకు గురికాకుండా దోమతెరలు తదితర వాటిని వినియోగిం చాలన్నారు.

# అరకులో తగ్గించిన రోడ్డు విస్తరణ...



అరకులోయ : పట్టణ కేంద్రంలో తెలుగుదేశం ప్రభుత్వం వచి రోడ్డు విస్తరణ చేపట్టి అరకులోయ పట్టణంలో కేంద్రంలో ప్రమాదాలు నివారణకై చూస్తుంటే రోడ్డు పనులు చేయిస్తున్న గుత్తేదారుడెమో రోడ్డు విస్తరణ సగానికి సగం తగ్గించేయడం వల్ల పట్టణంలో గల వ్యాపారులతో కాసులకు కక్కుర్తి పడి రోడ్డు విస్తరణ తగ్గించేశారేమోనని పలువురు స్తానీకులకు సందేహం వ్యక్తం అవుతుంది.రోడ్డు పనులు ప్రారంభం చేసినప్పుడు 11 మీటర్ల వరకు అన్నారు, నేడేమో రోడ్డు పనులు ప్రారంబించి 5 మీటర్లకు లోపే తగ్గించేయాడం వల్ల రోడ్డు అందంగా కనబడేదెలా?పుట్ పాత్ ఎక్కడ వస్తుంది.డ్రైనేజీ ఎక్కడ వస్తుందని పలువురు స్తానీకులు సందేహంతో, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర అపధర్మ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరకులోయ మండలంలో గల ఈ పెదలబుడు పంచాయతీ దత్తత తీసుకొని టౌన్ షిప్ రోడ్డు ఎంతో అందంగా వెడల్పు చేయించి వచే పోయే పర్యాటకులకు స్థానికులకు ఎటువంటి వాహనలకు ప్రమాదం జరగ్గాకుండా చర్యలు చెపాడుదం అనుకుంటే గుత్తేదారుడెమో రోడ్డు విస్తరణ తగ్గించేయడం వల్ల అధికారులు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో దీనిబట్టి అర్థం అవుతుందాని పలువురు స్థానిక గిరిజనులు సందేహం వ్యక్తం చేస్తున్నారు.

# 63వ వార్డులో చలివేంద్రం ప్రారంభం



గాజువాక : రోజురోజుకీ భానుడి బాగభగలు ఎక్కువవుతున్న తరుణంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయటం అభినందనీయమని గాజువాక వైసిపి అభ్యర్థి తిప్పల.నాగిరెడ్డి అన్నారు.63వ వార్డు కైలాస్ నగర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయకమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా సుమారు 3000 మంది పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమములో కమిటీ అధ్యక్షులు కర్రి. సత్యనారాయణ రెడ్డి, సభ్యులు కర్ణం.వేణు, కర్రి. జగన్మోహన్, జి.రామునాయుడు పలువురు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఆర్ ఐ హాస్పిటల్ ఉచిత వైద్యశిబిరం



సింహాచలం :72 వ వార్డు సింహాచలం దేవస్థానం శ్రీ నృశింహ సదన్ లో ప్రముఖ ఎన్ ఆర్ హాస్పిటల్ డాక్టరు సుబ్రమణ్యం బృంద సభ్యులు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు ఈ శిబిరంలో బీపీ షుగర్ గ్యాస్టిక్ మొదలగు ప్రాధమిక జబ్బులకు ఉచితంగా టెస్టులు నిర్వహించి వ్యాధినిర్ధారణ చేశారు .ఈ ఉచిత శిబిరానికి దేవస్థానం ఉద్యోగులు భారీగా హాజరై పరీక్షలు చేయించుకొని డాక్టర్ల సలహాలు సూచనలు తీసుకున్నారు

## సత్యదేవున్ని దర్శించిన ప్రముఖులు



సత్యదేవున్ని దర్శించిన కలెక్టర్ కార్తికేయ మిశ్రా



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని శుక్రవారం తూ.గో. జిల్లా కలెక్టర్ కార్తీకేయమిశ్రా శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర పునేటి శ్రీ స్వామివార్ని కుటుంబ సమేతముగా దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వీరికి ఆలయ మర్యాదలతో ఆలయ ఈవో ఎం.వి.సురేష్ బాబు,ఏసి ఈరంకి. జగన్నాధరావు,చైర్మెన్ ఐవి.రోహిత్, పిఆర్వో తులా.రాముడు ఘన స్వాగతము పలికారు.వీరికి దర్శనము అనంతరం వేద పండితులు ఆశీస్సులు అందజేశారు. అనంతరం వీరికి ఈవో స్వామివారి ప్రసాదాన్ని, జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ సతీష్, టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి. లక్ష్మీనారాయణ,ఆరై భాస్కర ప్రసాద్,ఈవో సీసీ గణపతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

కాట్రేనికోన : కాట్రేనికోన మండలం లో 33/11కెవి సబ్ స్టేషన్ నందు కాట్రేనికోన 11కెవి పల్లంకుర్రు 11కెవి ఆర్ డబ్ల్యూ ఎస్ - 1ఫీడర్ల పరిధిలోని కాట్రేనికోన, గెద్దనాపల్లి, నడవపల్లి, దొంతుకుర్రు, కుండలేశ్వరం, కందికుప్ప, పల్లం, పల్లంకుర్రు, బలుసుతిప్ప ప్రాంతాల్లో లేన్ మరమ్మతులు, విద్యుత్ తీగలకు తగిలిన చెట్లు నరికివేత నిమిత్తం నేడు శనివారం విద్యుత్ కోత విధించడం జరుగుతోందని ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ శాఖ అధికారులు రవికుమార్ తెలిపారు. దయచేసి ప్రజలు గమనించి సహకరించ వల్సిందిగా విద్యుత్ శాఖ అధికారులు కోరుతున్నారు.

# నెల రోజుల్లో విద్యుత్ వాహన పాలసీ




హైదరాబాద్: రాష్ట్రంలో విద్యుత్ వాహనాల వాడాకాన్ని పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన విద్యుత్ వాహన పాలసీ త్వరలో విడుదల చేయబోతున్నది. ప్రస్తుతం ఉన్న ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఈ పాలసీని విడుదల చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఫేమ్-2 మార్గదర్శకాలకు లోబడి ప్రకటించిన రాయితీలకు అనుగుణంగా ఈ పాలసీని రూపొందించినట్లు, దీంతో రాష్ట్రవ్యాప్తగా విద్యుత్‌తో నడిచే వాహనాల సరఫరా, మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేసినట్లు ఆయన చెప్పారు. ఫేమ్-2లో లేని పలు అంశాలు ఈ పాలసీలో ఉన్నాయన్నారు. వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నదని, దీంట్లోభాగంగా ఈవీ పాలసీని రూపకల్పన శ్రీకారం చుట్టిందన్నారు. దేశవ్యాప్తంగా విద్యుత్, హైబ్రిడ్ వాహనాల వినిమయాన్ని పెంపొందించడానికి కేంద్ర ప్రభుత్వం మార్చి నెలలో రూ.10 వేల కోట్లతో ప్రత్యేక పాలసీని ప్రకటించిన విషయం తెలిసిందే. దీంట్లోభాగంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఈవీ పాలసీలో తయారీదారులకు, వినియోగదారులకు, మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేయనున్నట్లు ఆయన సంకేతాలిచ్చారు.

**ఈవీలకోసం ఉబర్‌తో మహీంద్రా జట్టు**

విద్యుత్‌తో నడిచే వాహనాల వినిమయాన్ని పెంపొందించడానికి ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజం మహీంద్రా అండ్ మహీంద్రా..ట్యాక్సీ సేవల సంస్థయైన ఉబర్‌తో జతకట్టింది. ఇరు సంస్థల మధ్య కుదిరిన ఒప్పందంలో భాగంగా రాష్ట్రంలో ఉబర్‌కు 50 ఎలక్ట్రిక్ వాహనాలను సరఫరా చేయనున్నట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి.

# ఇంధనం..భగ్గు భగ్గు

**-ఆరు నెలల గరిష్ఠానికి క్రూడాయిల్**
**-75 డాలర్లు దాటిన బ్యారెల్ ధర**




లండన్: ఇంధన ధరలు మళ్లీ భగ భగ మండుతున్నాయి. ఇరాన్ నుంచి ఇంధన కొనుగోలును నిలిపివేయాలని అగ్రరాజ్యం అమెరికా ఆదేశాలతో అంతర్జాతీయ మార్కెట్లో సరఫరాపై ఆందోళన తీవ్రస్థాయికి చేరుకోవడంతో ఒక్కసారిగా ధరలు ఆకాశాన్ని అంటాయి. జూన్ నెలకుగాను బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 75.42 డాలర్లు పలికింది. గతేడాది అక్టోబర్ తర్వాత ఈ స్థాయికి ధరలు చేరుకోవడం ఇదే తొలిసారి. ఇరాన్‌పై కక్ష కట్టిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఆ దేశంతో సంబంధాలు తెంచుకోవాలని భారత్‌తో సహా ఇతర దేశాలకు హుకుం జారీ చేయడంతో అంతర్జాతీయ ఇంధన మార్కెట్లో ఆందోళనలు మరింత తీవ్రతరమయ్యాయి. ప్రస్తుత పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్న ఇంధన దేశాల కూటమి ఒపెక్ కూడా దీనిపై పెద్దగా స్పందించకపోవడంతో ఈ ఆందోళనను మరింత పెంచింది. ఉత్పత్తిలో కోత పెడుతున్నట్లు రష్యా, పెట్రోలియం ఎగుమతుల దేశాల కమిటీ ప్రకటించడంతో ఈ ఏడాది ఇప్పటికే భారీగా పెరుగుతున్న ఇంధన ధరలకు ఈ నిర్ణయంతో మరింత భగ్గుమననున్నాయని విశ్లేషకులు ఆందోళణ వ్యక్తంచేస్తున్నారు.

కానీ, ఒపెక్ కూటమిలో సభ్యులైన వెనిజులా, లిబియా దేశాలు మాత్రం ఉత్పత్తిని తగ్గించేది లేదని స్పష్టం చేశాయి కూడా. ఇరాన్ ఆంక్షల నుంచి మినహాయింపుల గడువును పొడగించేది లేదని అమెరికా ప్రభుత్వం స్పష్టం చేయడంతో బ్రెంట్ క్రూడాయిల్ ధర 75 డాలర్లు దాటిందని విశ్లేషకులు వెల్లడించారు. కానీ, చమురు ఉత్పత్తిలో అగ్రగామి దేశమైన సౌదీ అరేబియా..ఇప్పట్లో ఇంధన ధరలు భారీగా పెరిగే అవకాశాలేమి కనిపించడం లేదని వ్యాఖ్యానించడం కొసమెరుపు. అటు వెనిజులా, మరోవైపు అమెరికా నిర్ణయం తో ఇంధన ధరలు తీవ్ర ఆటుపోటులకు గురి కా వచ్చని సౌదీ ఇంధన శాఖ మంత్రి ఖలీద్ అల్-ఫాలియా తెలిపారు. ఇంధన విక్రయాలను అమెరికా బహిష్కరించినప్పటికీ మాకు ఒరిగేదేమి లేదని..తమ వద్ద కొనుగోలు చేయాలనుకునే దేశాలు తమ వద్దకు వస్తాయని ఇరాన్ మంత్రి ట్విట్టర్‌లో పేర్కొన్నారు. ఇరాన్ నుంచి చమురును దిగుమతి చేసుకోకూడదని భారత్‌తోపాటు చైనా, టర్కీ దేశాలను ఆదేశించి అమెరికా. దీంతో ఇప్పటికే గ్రీస్, ఇటలీ, జపాన్, దక్షిణ కొరియా, తైవాన్‌లు ఇంధన కొనుగోలును తగ్గించుకున్నాయి.

## డీజిల్ కార్లకు మారుతి గుడ్‌బై

న్యూఢిల్లీ: దేశంలో అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకీ..డీజిల్ కార్ల వినియోగదారులకు షాకిచ్చింది. ఏప్రిల్ 1, 2020 నుంచి అన్ని రకాల డీజిల్ కార్ల ఉత్పత్తిని నిలిపివేస్తున్నట్లు గురువారం సంస్థ ప్రకటించింది. కాలుష్యాన్ని నియంత్రించడానికి రూపొందించిన భారత్ స్టేజ్-6(బీఎస్-6) ప్రమాణాలు వచ్చే ఏడాది నుంచి కచ్చితంగా అమలు చేయాలని ఆటోమొబైల్ సంస్థలకు కేంద్రం హుకూం జారీ చేయడంతో సంస్థలు ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నాయి. దీంట్లోభాగంగా వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి అన్ని రకాల డీజిల్ కార్ల విక్రయాలు, ఉత్పత్తిని నిలిపివేస్తున్నట్లు కంపెనీ చైర్మన్ ఆర్‌సీ భార్గవ వెల్లడించారు. ప్రస్తుతం దేశీయంగా అమ్ముడవుతున్న కార్లలో దాదాపు 23 శాతం డీజిల్ కార్లు ఉండటం విశేషం.

## ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం

**ఇద్దరి ప్రాణాలు బలి**

హైదరాబాద్: వాహన యజమానుల నిర్లక్ష్యమే సగం ప్రమాదాలకు కారణం, ముందు వెనకాల ఎవరు ,ఏ వాహనం వస్తుందనే కనీస ఆలోచన లేకుండా వాహనాలు నడుపుతారు, వాళ్ల నిర్లక్ష్యంతో ఇతరులు అన్యాయంగా ప్రాణాలు కోల్పోతారు. ప్రస్ధుతం హైదరాబాద్ లో ఆటో డ్రైవర్ నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలిగొన్నాడు. హైదరాబాద్ లోని ఐడిఏ బోల్లారం మున్సిపాలిటి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ ఆటో డ్రైవర్ నిర్లక్ష్యంతో ఇద్దరు మృతి చెందారు. వివరాల్లోకి వెళితే బొల్లారం మున్సిపల్ కార్యాలయం ముంది ఓ ఫోర్ వీలర్ టాటా ఏస్ నిలబడి ఉంది. కాగా వెనక నుండి టూ వీలర్ పై సైదిరెడ్డి, 32, లక్ష్మీ ఇద్దరు వెళుతున్నారు.

దీంతో వారిని గమనించకుండా ముందు డోర్ తెరిచాడు ఆటో డ్రైవర్ . దీంతో డోర్ తగిలి పక్కనే రోడ్డుపై పడిపోయారు , ఆ వెంటనే టిప్పర్ వచ్చి ఇద్దరి పై నుండి వెళ్లింది. దీంతో వారు అక్కడికక్కడే మరణించారు.

# బాలీవుడ్‌లో అరంగేట్రం?



కన్నడ కస్తూరి రష్మిక మందన్న ఏ ముహూర్తాన చిత్రసీమలోకి అడుగుపెట్టిందో కానీ తారాపథంలో తిరుగులేని అవకాశాలతో దూసుకుపోతున్నది. ప్రస్తుతం తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో ఈ అమ్మడి చేతిలో అరడజనుకుపైగా సినిమాలున్నాయి. దక్షిణాదిలో అనతికాలంలోనే మంచి పాపులారిటీ సంపాదించుకున్న తార రష్మిక అని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. తాజాగా ఈ సొగసరి బాలీవుడ్ అరంగేట్రానికి వేదిక సిద్ధమైనట్లు తెలుస్తున్నది. హిందీలో ప్రముఖ దర్శకనిర్మాత సంజయ్‌లీలాభన్సాలీ ఓ చిత్రాన్ని నిర్మించబోతున్నారు. రణదీప్‌హుడా కథానాయకుడిగా నటించబోతున్న ఈ సినిమా ద్వారా రచయిత బల్విందర్‌సింగ్ జనూజా దర్శకుడిగా పరిచయంకాబోతున్నాడు. పోలీస్ నేపథ్య యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని రూపొందించనున్నారు. ఇందులో రష్మిక మందన్నను కథానాయికగా ఎంపిక చేసే ఆలోచనలో చిత్రబ ృందం ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే రష్మికకు కథ వినిపించారని, ఆమె అంగీకారం కోసం చిత్రబ ృందం ఎదురుచూస్తున్నదని అంటున్నారు. సంజయ్‌లీలాభన్సాలీ వంటి అగ్ర నిర్మాత చిత్రం కావడంతో రష్మిక ఈ సినిమాలో నటించే అవకాశం ఉందని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. ప్రస్తుతం ఈ సుందరి తెలుగులో విజయ్‌దేవరకొండ సరసన డియర్ కామ్రేడ్ చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. మే నెలలో విడుదలకానుంది.

## ఉత్తేజ్ యాక్టింగ్ స్కూల్



నటుడిగా, రచయితగా, డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా తెలుగు చిత్రసీమలో బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరుతెచ్చుకున్నారు ఉత్తేజ్. తాజాగా ఆయన నట శిక్షకుడిగా మారారు.మయూఖా టాకీస్ ఫిలిం యాక్టింగ్ స్కూల్ పేరుతో నటశిక్షణ సంస్థను నెలకొల్పారు. ఈ యాక్టింగ్ స్కూల్‌ను గురువారం హైదరాబాద్‌లో పూరి జగన్నాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్తేజ్ మాట్లాడుతూ అత్యుత్తమ ప్రమాణాలతో ఒక ఫిలిం ఇనిస్టిట్యూట్ ప్రారంభించాలనే కోరిక చాలా రోజుల నుంచి ఉంది. సమర్థవంతమైన, అనుభవజ్ఞులైన బోధకులు దొరికినప్పుడే ఫిల్మ్ ఇనిస్టిట్యూట్స్ విజయవంతం అవుతాయి. అలాంటి ఫ్యాకల్టీ దొరికింది కాబట్టే మయూఖా ఫిలిం యాక్టింగ్ స్కూల్‌ను ప్రారంభించాను. ఈ శిక్షణ సంస్థకు తమ అండదండలుంటాయని పూరి జగన్నాథ్, క ృష్ణవంశీ, సురేందర్‌రెడ్డి, జె.డి.చక్రవర్తి, నందినిరెడ్డితో పాటు పలువురు సినీ ప్రముఖులు ప్రోత్సాహాన్ని అందిస్తున్నారు. గురువారం నుంచి తొలి బ్యాచ్ తరగతులు ప్రారంభమయ్యాయి. రెండు నెలల పాటు శిక్షణనిస్తాం. అల్లు శిరీష్ ఇనిస్టిట్యూట్‌లో చేరతాను అని ఫోన్ చేసి చెప్పారు. అలాగే అల్లు అర్జున్ స్కూల్‌ను సందర్శిస్తానని మాటివ్వడం ఆనందంగా ఉంది అన్నారు. ఉత్తేజ్‌తో ముప్పై రెండేళ్లుగా స్నేహం ఉంది. నన్ను రాంగోపాల్‌వర్మకు పరిచయం చేసి నేను దర్శకుడిగా మారడానికి కారకుడయ్యారు. ఉత్తేజ్ యాక్టింగ్ స్కూల్‌ను స్థాపించడం ఆనందంగా ఉంది. మా అబ్బాయి ఆకాష్‌కు ఉత్తేజ్ నటనలో శిక్షణ ఇచ్చాడు అని పూరి జగన్నాథ్ చెప్పారు. మంచి విలువలు,క్రమశిక్షణతో ప్రారంభమైన ఈ యాక్టింగ్ స్కూల్ అగ్రశేణి ఫిలిం ఇనిస్టిట్యూట్‌గా ఎదగాలని జేడీ చక్రవర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీభూపాల్, నడిమింటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# చిత్రభాను

# అవెంజర్స్- ఎండ్‌గేమ్

## రివ్యూ



ఇప్పటివరకూ హాలీవుడ్‌లో ఎన్నో సూపర్‌హీరో చిత్రాలు వచ్చాయి. ప్రపంచాన్ని అంతం చేయాలనుకున్న దుష్టశక్తులపై ఆ సూపర్ హీరోలందరూ తమదైన శైలిలో పోరాడి ప్రేక్షకులతో ఔరా! అనిపించారు. ఈ విశ్వాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని అందుకోసం అత్యంత శక్తివంతమైన ఆరు ఇన్ఫినీటీ స్టోన్స్‌ను సంపాదిస్తాడు థానోస్. అతన్ని ఎదుర్కోవడానికి 'అవెంజర్స్' బ ృందం యత్నించి ఓడిపోతుంది. కొందరు సూపర్‌హీరోలు అద ృశ్యమైపోతారు. గతేడాది విడుదలైన 'అవెంజర్స్: ఇన్ఫినిటీవార్' బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. దానికి కొనసాగింపుగా, అద ృశ్యమైన కొందరు సూపర్‌హీరోలు ఎలా తిరిగి వచ్చారు? మిగిలిన వారితో కలిసి థానోస్‌ను ఎలా ఎదుర్కొన్నారు? అని చెప్పే చిత్రమే 'అవెంజర్స్: ఎండ్‌గేమ్'. విడుదలకు ముందే బాక్సాఫీస్ వద్ద రికార్డులు స ృష్టించిన ఈ చిత్రం శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

కథేంటంటే: థానోస్ శక్తివంతమైన ఇన్ఫినిటీ స్టోన్స్‌తో సగానికిపైగా ప్రపంచాన్ని నాశనం చేస్తాడు. అదే సమయంలో కెప్టెన్ మార్వెల్ నెబులాను, అంతరిక్షంలో చిక్కుకుపోయిన టోనీ స్టార్క్‌ను కాపాడుతుంది. వారు భూమిపైకి చేరుకుని బ్లాక్‌విడో, హల్క్, కెప్టెన్ అమెరికా, రాకెట్, థార్ తదితరుల బ ృందాన్ని కలుస్తుంది. థానోస్ చేతిలో ఉన్న ఇన్ఫినిటీ స్టోన్స్‌ను తీసుకుని, అతని చర్యలు అడ్డుకట్టవేయాలని భావిస్తారు. థానోస్ దగ్గరకు వెళ్లిన అవెంజర్స్ ఆశ్చర్యపోతారు. ఆ స్టోన్స్‌ను ఎవరూ వాడకూడదనే ఉద్దేశంతో నాశనం చేసినట్లు చెబుతాడు. దీంతో కోపంతో థార్.. థానోస్ తలను నరికేస్తాడు. అయితే, కాలంలో ప్రయాణించి ఆ రాళ్లను సంపాదిస్తే, థానోస్ నాశనం చేసిన ప్రపంచాన్ని తిరిగి తీసుకురావచ్చని అవెంజర్స్ భావిస్తారు. అందుకు వారు ఏడు గ్రూప్‌లుగా విడిపోతారు. మరి అలా విడిపోయిన అవెంజర్స్ ఆ స్టోన్స్‌ను సంపాదించారా? థానోస్ నాశనం చేసిన ప్రపంచాన్ని తిరిగి తీసుకొచ్చారా? తల నరికినా థానోస్ ఎలా బతికాడు? చివరకు అతన్ని అవెంజర్స్ ఎలా అంతం చేశారు? అన్నదే 'ఎండ్‌గేమ్' కథ.

ఎలా ఉందంటే: గతేడాది విడుదలైన 'అవెంజర్స్: ఇన్ఫినిటీవార్'కు ఇది కొనసాగింపు అని చెప్పాలి. అందులో చాలా ప్రశ్నలకు సమాధానాలు లభించలేదు. వాటన్నింటికీ ఇందులో సమాధానం చెప్పే ప్రయత్నం చేశారు దర్శకులు రుస్సో బ్రదర్స్. అందుకు తగినట్టుగానే సన్నివేశాలను రాసుకున్నారు. అద ృశ్యమైన సూపర్‌హీరోలు కలవడం.. థానోస్ దగ్గర ఉన్న ఇన్ఫినిటీ స్టోన్స్‌ను తిరిగి సంపాదించడం ద్వారా అతని చర్యలకు అడ్డుకట్టవేయాలని చూడటం ఆసక్తిని కలిగిస్తుంది. అయితే, ఎప్పుడైతే అతను వాటిని నాశనం చేసినట్లు చెబుతాడో.. సూపర్‌హీరోలు వాటిని ఎలా తిరిగి తెస్తారన్న ఉత్కంఠ ప్రేక్షకుడిలో కలుగుతుంది.

వారంతా కాలంలో ప్రయాణించి గతంలోకి వెళ్లడం, అక్కడ జరిగే సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. అదే సమయంలో హల్క్, రాకెట్‌లతో నవ్వులు పంచే ప్రయత్నం చేసింది చిత్ర బ ృందం. సినిమా దాదాపు 3గంటల పాటు సాగుతుంది. రుస్సో బ్రదర్స్ తాము అనుకున్న చాలా సన్నివేశాలను అలాగే చూపించాలనుకున్నారు. అందుకే ప్రథమార్ధంలో చాలా సన్నివేశాల్లో కాస్త సాగదీత కనిపిస్తుంది. ఆయా సన్నివేశాలకు కత్తెర వేస్తే ఇంకాస్త బాగుండేది. ఆ ఇన్ఫినిటీ స్టోన్స్‌ను సంపాదించిన తర్వాత అవెంజర్స్ బ ృందం థానోస్‌ను ఎలా ఎదుర్కొందో ద్వితీయార్ధంలో చక్కగా చూపించారు దర్శకులు. అద్భుతమై యాక్షన్ సన్నివేశాలకు తోడు, భావోద్వేగ సన్నివేశాలో ప్రేక్షకులను కట్టిపడేశారు. అవెంజర్స్ అభిమానులను క్లైమాక్స్ కంటతడి పెట్టిస్తుంది.

ఎవరెలా చేశారంటే: 'ఎండ్‌గేమ్' లీడ్ రోల్స్ ఏవైనా ఉన్నాయంటే వాళ్లే రాబర్ట్ డౌనీ జూనియర్(ఐరన్‌మ్యాన్), క్రిస్ ఇవాన్స్(కెప్టెన్ అమెరికా). సినిమాలో అత్యధిక సన్నివేశాల్లో వీరే కనిపిస్తారు. ఈ సినిమా తర్వాత వీరి పాత్రలు కనిపించవని వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వీడ్కోలు చిత్రంగా చెబుతున్న ఇందులో అద్భుత నటనతో అదరగొట్టేశారు. క్రిస్ హెమ్స్‌వర్త్(థార్), బెనిక్టిడ్ కంబర్ బ్యాచ్(డాక్టర్ స్ట్రేంజ్)లు కూడా మెప్పించారు. ఈ సినిమాలో కాస్త నవ్వులు పంచిన పాత్రలు ఏవైనా ఉన్నాయంటే అవి హల్క్, రాకెట్. 'ఇన్ఫినిటీవార్'తో పోలిస్తే, జోష్ బ్రోలిన్(థానోస్)పాత్ర శక్తిమంతంగా లేదు. సూపర్ హీరోలను హైలైట్ చేసే ఉద్దేశంతోనే అతని పాత్రను తగ్గించి రాసినట్లు అనిపిస్తుంది. ఇక ప్రత్యేకంగా చెప్పుకోవాల్సింది బ్రీ లార్సన్(కెప్టెన్ మార్వెల్).

కథకు బలమైన పాత్ర కూడా అదే.

రుస్సో బ్రదర్స్ మరోసారి వెండితెరపై తమ స్టామినా ఏంటో చూపించారు. అయితే, ఈసారి ఎక్కువ సినిమాటిక్ లిబర్టీని తీసుకున్నారు. తాజా చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉండటంతో అందుకు తగినట్టుగానే సన్నివేశాలను రాసుకున్నారు. ప్రతీ ఫ్రేమ్‌ను ఉత్సుకత కలిగించేలా తీర్చిదిద్దారు. ముఖ్యంగా స్క్రీన్‌ప్లే విషయంలో ఎంతో జాగ్రత్త తీసుకున్నారు. తర్వాత ఏం జరుగుతుందన్న ఉత్కంఠను ప్రేక్షకుడిలో కలిగించారు. అయితే, ప్రథమార్ధంలో కొన్ని సన్నివేశాలకు కత్తెర వేసి ఉంటే బాగుండేది. ఇక సంగీతం పరంగా ఈ సినిమాను మరోస్థాయికి తీసుకెళ్లాడు అలెన్ సిల్వస్ట్రీ. యాక్షన్ సన్నివేశాలకు అనుగుణంగా వచ్చే నేపథ్య సంగీతం ఆయా సన్నివేశాల్లో లీనమయ్యేలా చేస్తుంది. మార్వెల్ సినిమా నిర్మాణ విలువల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. విజువల్ ఎఫెక్ట్స్ అద్భుతంగా ఉన్నాయి.

# గ్యాంగ్‌స్టర్‌గా శృతిహాసన్



శ ృతిహాసన్ గ్యాంగ్‌స్టర్ అవతారమెత్తింది. శత్రువులపై సమరానికి సై అంటూ తన పవర్ చూపించబోతున్నది. విద్యుత్‌జమ్వాల్, శ ృతిహాసన్ జంటగా మహేష్ మంజ్రేకర్ దర్శకత్వంలో ఓ హిందీ చిత్రం రూపొందుతున్నది. యాక్షన్ డ్రామా ఇతివ ృత్తంతో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రానికి పవర్ అనే పేరును ఖరారు చేశారు. ఇందులో విద్యుత్‌జమ్వాల్, శ ృతిహాసన్ ఇద్దరు గ్యాంగ్‌స్టర్స్‌గా కనిపించబోతున్నట్లు సమాచారం. ఈ సినిమాలో శ ృతిహాసన్‌కు సంబంధించిన లుక్ సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నది. అందులో శత్రువుపై తుపాకీ గురిపెట్టి కనిపిస్తున్నది శ ృతిహాసన్. షర్ట్ ధరించి డీ గ్లామర్‌గా కనిపిస్తున్న ఆమె లుక్ అభిమానులను ఆకట్టుకుంటున్నది. ఈ సినిమాలో విద్యుత్‌జమ్వాల్ ప్రియురాలిగా శ ృతిహాసన్ నటిస్తున్నట్లు తెలిసింది. అనివార్య పరిస్థితుల్లో వారు గ్యాంగ్‌స్టర్స్‌గా ఎలా మారారు? ఎందుకు తుపాకీ పట్టారు? అనే అంశాల్ని చర్చిస్తూ మహేష్ మంజ్రేకర్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇందులో శ ృతిహాసన్ పాత్ర శక్తివంతంగా సాగుతుందని, ఆమెపై భారీ పోరాట ఘట్టాలను తెరకెక్కించినట్లు చిత్రబ ృందం తెలిపింది. జూలైలో ఈ చిత్రం విడుదలకానుంది.

# తీరభద్రతలో సవాళ్లను ధీటుగా ఎదుర్కొంటున్నాం

## కోస్ట్ గార్డ్ తూర్పు ప్రాంత అడిషనల్ డైరక్టర్ జనరల్ కె.ఆర్.నౌటియాల్



కాకినాడ : దేశ రక్షణ, తీర ఆర్థిక వ్యవస్థ బ్రతలో సవాళ్లను ధీటుగా ఎదుర్కొనేందుకు ఇండియన్ కోస్ట్ గార్డ్ దళాన్ని ఎప్పటికప్పుడు అత్యాధునిక సాంకేతికతలతో నిరంతరం ఆధునీకరిస్తున్నామని కోస్ట్ గార్డ్ తూర్పు ప్రాంత అడిషనల్ డైరక్టర్ జనరల్ కె.ఆర్.నౌటియాల్ తెలిపారు.

శుక్రవారం ఉదయం స్థానిక డీప్ వాటర్ పోర్ట్ జెట్టి నుండి ఇండియన్ కోస్ట్ గార్డ్ విభాగంలోనికి నూతనంగా ప్రవేశ పెట్టిన ప్రియదర్శిని ఫాస్ట్ పెట్రోల్ వెసల్ సేవలను కాకినాడ స్థావరంగా కమీషన్ చేస్తూ కోస్ట్ గార్డ్ తూర్పు ప్రాంత అడిషనల్ డైరక్టర్ జనరల్ కె.ఆర్.నౌటియాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కాకినాడ కోస్ట్ గార్డ్ స్టేషన్ సిబ్బంది నుండి గార్డ్ ఆఫ్ ఆనర్, గౌరవ వందనాలను స్వీకరించి, నూతన నౌక పై జాతీయ పతాకం, ఫలకాల ఆవిష్కరణతో తూర్పు తీర రక్షణ దళంలోకి అత్యాధునిక గస్తీ నౌకను ప్రవేశ పెట్టారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన ముఖ్య అతిధిగా ప్రసంగిస్తూ 7600 కిమీల దేశ తీర రేఖను, 2.01 మిలియన్ చదరపు కిలోమీటర్ల తీర ఆర్థిక జోన్ ను అనునిత్యం రక్షిస్తోందన్నారు. 90 శాతం దేశ వాణిజ్యం సముద్ర మార్గంలోనే జరుగుతుండగా, 90 శాతం దేశ ఇంధన అవసరాలు సముద్ర తీరం ద్వారానే సమకూరుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కీలక వ్యవస్థలను కాపాడేందుకు తీర రక్షణ దళం కంటికి రెప్పలా నిత్యం, నిరంతరాయంగా కృషి చేస్తోందని, ఇందుకు కోస్ట్ గార్డ్ దళాన్ని గడచిన 10 ఏళ్ల కాలంలో ఎప్పటికప్పుడు స్టేట్ ఆఫ్ ఆర్ట్ సాంకేతిక పరిజ్ఞానం, సాధన సంపత్తితో నవీకరించడం జరుగుతోందన్నారు. గడచిన పదేళ్లతో పోలిస్తే ఆధునీకరణలో 222 శాతం, సాధన సంపత్తి పరిపుష్టీకరణలో 187 శాతం పురోగతి సంతరించుకుని ఇండియన్ కోస్ట్ గార్డ్ దళం ప్రపంచంలో 4వ అతి పెద్ద కోస్ట్ గార్డ్ వ్యవస్థగా నిలుస్తోందన్నారు. ప్రస్తుతం 46 రాడర్ స్టేషన్లతో దేశ తీరం వెంబడి నిశితమైన ఎలక్ట్రానిక్ సర్వైవ లెన్స్ నిఘా ఉండగా, 143 గస్తీ నౌకలు, 62 ఎయిర్ క్రాఫ్టు రక్షణ చర్యలలో సదా సంసిద్ధంగా పనిచేస్తున్నాయన్నారు. దేశ తీరంలో మలో 38 రాడార్ వ్యవస్థలు నెలకొల్పనుండగా ఇందులో 6 ఆంధ్రప్రదేశ్ తీరంలోనే త్వరలో ఏర్పాటు కానున్నాయని తెలిపారు. తీర రక్షణతో పాటు సముద్ర జలాల్లో కాలుష్య నివారణ, ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా వాణిజ్య నౌకలు, మత్స్యకారుల అన్వేషణ, కాపాడడం, మత్తు పదార్థాలు రవాణా నిరోధం అంశాలలో కోస్ట్ సేవలు అందిస్తోందని తెలియజేసారు. 1977-78 నుండి జిఆర్ఎస్ఈ షిప్ యార్డ్ సంస్థ ఎన్నో రక్షణ






నౌకలను కోస్ట్ గార్డ్, ఇండియన్ నేవీలకు నిర్మిస్తోందని, మన నౌకల నమూనాలను అంతర్జాతీయంగా ఎన్నో దేశాలు అధ్యయనం చేసి అనుకరిస్తున్నాయన్నారు. నూతనంగా తూర్పు తీర రక్షణ దళంలోకి వచ్చిన ప్రియదర్శిని నౌకను పూర్తిగా స్వదేశీయగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించినందుకు జిఆర్ ఎస్ ఈ షిప్ యార్డ్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఈ నౌకతో తీర రక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్న కమాడింగ్ ఆఫీసర్ మహావీర్ సింగ్ ను, ఆయన టీముకు అడిషనల్ డైరక్టర్ జనరల్ నౌటియాల్ అభినందనలు తెలియజేశారు.

కార్యక్రమంలో జిఆర్ ఎస్ఈ సంస్థ సియండి విపిన్ కుమార్ సక్సేనా ప్రియదర్శిని నౌక విశిష్టతలను అందరికీ వివరించారు. 34 నాట్ల గరిష్ట వేగంతో సాగే ఈ నౌకలో 40య60 బోఫోర్స్ తుపాకీ, రెండు ఇజ్రయల్ తయారీ ఎస్ఆర్ సిజి గన్లు, అత్యాధునిక కమ్యూనికేషన్, నేవిగేషన్ వ్యవస్థలు ఉన్నాయన్నారు.

కార్యక్రమంలో కోస్ట్ గార్డ్ తూర్పు ప్రాంత ఇన్స్ పెక్టర్ జనరల్ పరమేశ్ శివమణి, డిఐజి నవదీప్ రాజ్, జిల్లా కలెక్టర్ కార్తి కేయ మిశ్రా, కెఎస్ పిఎల్ సీఈఓ కె.మురళీధర్, కాకినాడ కోస్ట్ గార్డ్ స్టేషన్ కమాండింగ్ ఆఫీసర్ శ్యామ్ కుమార్, ప్రియదర్శిని నౌక కమాండింగ్ ఆఫీసర్ మహవీర్ సింగ్, అడిషనల్ ఎస్ చక్రవర్తి పలువురు ప్రముఖులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

---

### అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కళాశాలతో

# గీతం అవగాహనా ఒప్పందం

## పర్యావరణ శాస్త్రంలో నూతన అంశాలపై అధ్యయనం



సాగర్‌నగర్ : దేశంలోని పట్టణ పర్యావరణం, పారిశుద్ధ్యంపై శిక్షణ, పరిశోధన, కన్సల్టన్సి కార్యకలాపాలు నిర్వహించే ప్రభుత్వరంగ విభాగం అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఎఎస్‌సిఐ) గీతం డీమ్డ్ విశ్వవిద్యాల యంతో శుక్రవారం తేది అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ మేరకు గీతం ఇన్‌చార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ సమక్షంలో ఎఎస్‌సిఐ పర్యావరణ విభాగం అధిపతి ప్రొఫెసర్ జి.సుబ్రహ్మణ్యం, గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ ఒప్పంద పత్రాలు పై సంతకాలు చేశారు.

ఈ సందర్భంగా అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఎఎస్‌సిఐ) ప్రొఫెసర్ జి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విశాఖ వంటి పట్టణాలలో పారిశుద్ధ్యం ముఖ్యంగా మానవ వ్యర్థాల శుద్ధి రానున్న రోజులలో ప్రధాన సమస్య కానున్నదని పేర్కొన్నారు. దీనిని పరిష్కరించాలంటే శిక్షణ పొందిన పర్యావరణ నిపుణులు అవసరమన్నారు.ఇందుకు సివిల్‌ఇంజనీరింగ్ కోర్సుతో పాటు ఎమ్మెస్సీ పర్యావరణ శాస్త్రంలో ప్రత్యేక సిలబస్‌ను రూపొందించినట్లు తెలిపారు. ఈ అంశాలపై అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఎఎస్‌సిఐ) నిపుణులతో గీతం అద్యాపకులకు, విద్యార్థులకు భోధన, పరిశోధనలో సహకారం అందిస్తామని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులకు ఈ రంగంలో ఫెలో షెప్ అందించడానికి సిద్ధాంగా ఉన్నామన్నారు.

గీతం అధ్యక్షులు ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ అకర్షణీయ నగరంగా ఎంపికైన విశాకను మరింత పరిశుభ్రతతో చూడాలంటే పట్టణ పారిశుద్ధ్య నిర్వహణ నిపుణుల పర్య వేక్షణలో జరగాలన్నారు.

బయోవేస్టు పార్క్ వంటివి ఏర్పాటు కావాలన్నారు.గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఈ అంశంపై బాబాఅణుశక్తి పరిశోధనా కేంద్రంతో కలిసి పనిచేస్తుందోన్నారు.

కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్.శరత్ చంద్రబాబు, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ పర్యావరణ శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎన్.శ్రీనివాస్, సివిల్ ఇంజనీరింగ్ప్రొఫెసర్లు రమేష్, కె.వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

---

# ఏసీబీ వలలో ఏఓ

### ఎరువుల దుకాణం లైసెన్సు రెన్యువల్ విషయంలో లంచం డిమాండ్ ...

### చోడవరం ఏ.ఒ.గా పూర్తిస్దాయి బాధ్యతలు చేపట్టిన రెండు నెలలకే..



చోడవరంః చోడవరం మండల వ్యవసాయాధికారిణి కె.ఉమామహేశ్వరి శుక్రవారం ఓ ఎరువుల దుకాణదారుని నుండి లైసెన్సు విషయమై లంచం తీసుకుంటూ ఉండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసిబి డీఎస్పీ కె.రంగరాజు ఆధ్వర్యంలో నలుగురు ఎస్పైల బృందం ఈ దాడుల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసిబి డిఎస్పీ కె.రంగరాజు అందజేసిన సమాచారం మేరకు పట్టణంలోని చినబజారు వీధిలో గల పసుమర్తి ఆదినారాయణ సన్స్ ఎరువులు, పురుగులు దుకాణానికి మార్చి నెలాఖరుతో కాలపరిమితి ముగిసిందన్నారు. లైసెన్సు పునరుద్దరణకు సంబంధించి, అనుమతిచ్చేందుకుగాను ఒక్కో దుకాణానికి రూ.8,000లు చొప్పున మొత్తం రూ.16,000లు ఏ.ఒ. డిమాండ్ చేసారన్నారు. ఆ సొమ్ము ఇవ్వలేని ఎరువుల దుకాణదారుడు ఏప్రియల్ నెలలో మళ్లీ రెన్యువల్‌కు దరఖాస్తు చేసారన్నారు. వీటికి గాను రూ.3,000లు కలిపి మొత్తం రూ.19,000లు డిమాండ్ చేసారన్నారు. ఈ నేపధ్యంలో ఎరువుల దుకాణదారుడు ఏసిబిను ఆశ్రయించారని తెలియజేసారు. ముందస్తు పధకం ప్రకారం అదే కార్యాలయంలో పనిచేస్తున్న వ్యవసాయ విస్తరణాధికారి బి.జగన్నాధం లంచం సొమ్ము అందుకుని, ఏ.ఒ.కు అందజేసాడు. అదే సమయంలో అక్కడకు చేరుకున్న ఏసిబి బృందం లంచం తీసుకుంటుండగా ఏ.ఒ.ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోగలిగారు. పట్టుబడిన ఇద్దరు వ్యవసాయాధికారులపై కేసులు నమోదు చేసి, శనివారం కోర్టుకు తరలించనున్నట్లు డిఎస్పీ తెలియజేసారు. ఈ దాడుల్లో ఎస్పైలు ఎం.వి. గణేష్, ఈ. రమణమూర్తి, కె. లక్ష్మణమూర్తి, ఎస్.కె. గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

---

### అంతరిక్షరంగ పరిశోధనల్లో

# ఏయూ భాగస్వామి కావాలి

- ఫిజికల్ రీసెర్చ్ లేబరేటరీ సంచాలకులు ఆచార్య అనీల్ భరద్వాజ్
- ఘనంగా వర్సిటీ ఆవిర్భావ దినోత్సవం

ఆంధ్రా యూనివర్శిటీః అంతరిక్ష పరిశోధనల్లో ఆంధ్రవిశ్వవిద్యాలయం భాగస్వామి కావాలని ఫిజికల్ రీసెర్చ్ లేబరేటరీ సంచాలకులు ఆచార్య అనీల్ భదర్వాజ్ అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ 94వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రవిశ్వవిద్యాలయం సమాజానికి ఉపయుక్తమైన విభిన్న కోర్సులను ప్రారంభించి అందించడం జరిగిందన్నారు. విద్యార్థులతో చిన్నపాటి ఉప గ్రహాలను తయారు చేయించాలని, వీటిని ఇస్రో సహాయంతో అంతరిక్షంలోనికి పంపడం జరుగుతోందన్నారు. గగనయాన్‌లో భాగంగా 2022 నాటికి వ్యోమ గాములను అంతరిక్షంలోనికి పంపడం జరుగు తుందన్నారు. ఈ ప్రయోగంలో ఏయూకు చెందిన ఇంజనీరింగ్, జీవశాస్త్ర, సైన్స్ విభాగాలు విలువైన సహకారం అందించాలన్నారు. చంద్రయాన్, మంగళయాన్, ఆదిత్య ఎల్ 1 వంటి ప్రయోగాలకు అవసరమైన ఉపకరణాలను తీర్చిదిద్దే దిశగా విశ్వవిద్యాలయం పనిచేయాలన్నారు. వర్సిటీలో సేవలు అందించి పదవీ విరమణ చేసిన ఉద్యోగులను సత్కరించడం మంచి సంప్రదాయమన్నారు. అంతరిక్ష విజ్ఞాన రంగంలో ఏయూ ఎంతో విశిష్ట



పరిశోధనలు సాగించిందన్నారు. వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయాన్ని జ్ఞానాన్వేషణ వేదికగా నిలుపడం జరుగుతోందన్నారు. దేశంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాలలో తొలి 10లో స్థానం, ప్రపంచంలోని అత్యుత్తమ 100 విశ్వవిద్యాలయాలలో ఒకటిగా నిలపడం లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. నేడు ఏయూ విశ్వానికే సుపరిచితమన్నారు. రూసాలో భాగంగా రూ 100 కోట్లు నిధులు ఏయూకు సమకూరాయన్నారు.

---

# జర్నలిస్టులకు అండగా ఉంటా...

## కొణతాల సీతారాం



అనకాపల్లి : అనకాపల్లి నియోజకవర్గ జర్నలిస్టులకు ఎల్లవేళల అండగా ఉంటానని, జై అనకాపల్లి సేన నాయకులు ఎస్ఆర్‌బి కెమికల్స్ అధినేత, కొణతాల సీతారాం అన్నారు. శుక్రవారం స్థానిక వివేకానంద హాలులో జరిగిన యుజేఎఫ్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకువచ్చె అనకాపల్లి జర్నిలిస్టులకు ప్రభుత్వం న్యాయం చేయలేదని అన్నారు. 20 ఏళ్లుగా ఇళ్ల స్థలాలు కోసం వీరు పోరాటం చేస్తున్నారని అన్నారు. రానున్న ప్రభుత్వం అయిన వీళ్లకు న్యాయం చేయకుంటే, తాను వీరికోసం పోరాటం చేస్తానని అన్నారు. అనంతరం సమాచార హక్కు వినియోగదారుల చట్టం ఉద్యమ కర్త కాండ్రేగుల వెంకటరమణ, సీనియర్ జర్నలిస్టు భీమరశెట్టి వెంకటేష్‌ను మాజీ మంత్రి దాడి వీరభద్రరావు వైసీపీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సత్యవతి సమక్షంలో సన్మానించారు.

---

### ఒకరు దుర్యోధనుడు.. మరొకరు దుశ్శాసనుడు

*మోదీ, అమిత్ షాపై సీతారాం ఏచూరీ విమర్శలు*



కోల్‌కతా: ప్రధానమంత్రి నరేంద్ర మోదీని, భారతీయ జనతా పార్టీ జాతీయాధ్యక్షుడు అమిత్ షాను దుర్యోధనుడు, దుశ్శా సనుడితో పోల్చారు సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరీ. పశ్చిమ బెంగాల్‌లోని హావ్డా ప్రాంతంలో ఆయన మీడి యాతో మాట్లాడుతూ ప్రస్తుతం రాజకీయ మహా భారతం కొనసాగుతోందని ఆయన వ్యాఖ్యానించారు. 100 మంది కౌరవ సోదరుల్లో మనం దుర్యోధన, దుశ్శాసనల పేర్లను మాత్రమే గుర్తు పెట్టుకుంటాం. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ (భాజపా)లోనూ మనం ఎంతమంది పేర్లను గుర్తుకు తెచ్చుకుంటున్నాం. కేవలం మోదీ-అమిత్ షా పేర్లు మాత్రమే. మహా భారతంలో చివరకు కౌరవులు ఎటువంటి పరిస్థితులను ఎదుర్కొన్నారో.. అటువంటి పరిస్థితులనే ఇప్పుడు ఇక్కడ జరుగుతున్న రాజకీయ మహా భారతంలో భాజపా ఎదుర్కోవాల్సి ఉంటుంది అని వ్యాఖ్యానించారు.

కాగా, పశ్చిమ బెంగాల్‌లో మొత్తం 42 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. ఏడు దశల్లో ఈ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఏప్రిల్ 23న జరిగిన మూడో దశ ఎన్నికల్లో భాగంగా రాష్ట్రంలోని 5 స్థానాల్లో పోలింగ్ జరిగింది. ఏప్రిల్ 29న రాష్ట్రంలోని మరో 8 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. 2014 ఎన్నికల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ 34 సీట్లను గెలుచుకుంది. ఈ సారి అన్ని స్థానాల్లోనూ గెలుపే లక్ష్యంగా పని చేస్తోంది. రాష్ట్రంలో చతుర్ముఖ పోటీ ఉంది. టీఎంసీ, భాజపా, కాంగ్రెస్, వామపక్షాలు జోరుగా ప్రచారంలో పాల్గొంటున్నాయి.




VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com